Published by Telangana
TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 199 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ బుధవారం 13-08-2025 పేజీలు :12 వెల :2/-

**విలేకరులు కావలెను**

సత్య మేవ జయతే తెలుగు దినపత్రికలో పనిచేయుటకువిలేకరులు కావలెను..వికారాబాద్.జిల్లా వ్యాప్తంగా వికారాబాద్ మండలం దారుర్, పరిగి, నియోజకవర్గం. పూడూర్. నవాబ్ పేట్. మర్పల్లి. కొడంగల్. కోట్ పల్లి. బంటారం.తాండూర్. నియోజకవర్గం. ప్రతి మండలంలో పనిచేయుటకు యువతి యువకులు కావలెను. కొత్త వారికీ మరియు. అనుభవం ఉన్న వారికీ అవకాశం ఇవ్వబడును. టైమ్ పాస్ కోసం ఫోన్ చేయవద్దు.. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.

1.జె. భాస్కర్. సత్యమేవ జయతే తెలుగు దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్.

2.వికారాబాద్ జిల్లా. స్టాఫ్ రిపోర్టర్ కిందొడ్డి. అంజయ్య ఫోన్ నెంబర్ 9573042872...



## 'కాల్చి పారేస్తా' అన్న పులివెందుల డీఎస్పీపై
# అంబటి రాంబాబు ఫైర్


2లో

- పులివెందుల వైసీపీ కార్యాలయం వద్ద ఆ పార్టీ కార్యకర్తలకు డీఎస్పీ వార్నింగ్
- పోలీసు ఉద్యోగం ఇచ్చింది ప్రజలను కాల్చిపారేయడానికా? అని ప్రశ్నించిన అంబటి
- చంద్రబాబు, డీజీ అండగా ఉన్నారని అహంకారమా? అని మండిపాటు
- ఇది డీఎస్పీ అహంకారానికి నిదర్శనమని వ్యాఖ్య
- వైసీపీ కార్యకర్తల గుండెలు మండిపోతున్నాయన్న అంబటి

# వీధి కుక్కలపై సుప్రీంకోర్టు ఆదేశాలు... రాహుల్ గాంధీ తీవ్ర అభ్యంతరం


2లో

- ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో వీధి కుక్కలన్నింటినీ తరలించాలని సుప్రీంకోర్టు ఆదేశం ఇది క్రూరమైన, అవివేకమైన చర్య అంటూ వ్యతిరేకించిన రాహుల్ గాంధీ
- ప్రజల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపిన సర్వోన్నత న్యాయస్థానం
- ఆదేశాలకు వ్యతిరేకంగా ఇండియా గేట్ వద్ద జంతు ప్రేమికుల ఆందోళన, అరెస్టులు
- సుప్రీం తీర్పు చట్టవిరుద్ధమని ఆరోపిస్తున్న జంతు సంక్షేమ సంస్థలు


2లో

## హైదరాబాద్, సికింద్రాబాద్ సహా దేశంలోని 6,115 రైల్వే స్టేషన్లలో ఫ్రీ వైఫై సేవలు

- 'డిజిటల్ ఇండియా' కార్యక్రమంలో భాగంగా ఈ నిర్ణయం
- రాజ్యసభలో అధికారికంగా వెల్లడించిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్
- దాదాపు అన్ని స్టేషన్లలో 4జీ/5జీ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయని వెల్లడి
- హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడ స్టేషన్లలోనూ ఈ సౌకర్యం

## ఐటీ ఉద్యోగులు ఇంటి నుంచి పని చేసేలా చూడాలి:
# భారీ వర్షాలపై రేవంత్ రెడ్డి సమీక్ష

- మూడు రోజుల పాటు అన్ని శాఖల ఉద్యోగులకు సెలవులు రద్దు చేయాలని ఆదేశం
- ఆకస్మిక వరదలు వస్తే ఎయిర్ లిఫ్టింగ్‌కు హెలికాప్టర్లు సిద్ధంగా ఉండాలని సూచన
- రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో సీనియర్ అధికారులను ప్రత్యేకంగా నియమించాలన్న సీఎం



**హైదరాబాద్ :** తెలంగాణలో భారీ వర్షాల నేపథ్యంలో ఐటీ ఉద్యోగులు ఇంటి నుంచి పనిచేసేలా చూడాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రానున్న మూడు రోజుల పాటు అన్ని శాఖల ఉద్యోగుల సెలవులను రద్దు చేయాలని ఆయన ఆదేశించారు. ఆకస్మిక వరదలు సంభవించే అవకాశం ఉన్నందున ఎయిర్‌లిఫ్టింగ్ కోసం హెలికాప్టర్లను సిద్ధంగా ఉంచాలని సూచించారు. పరిస్థితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇంఛార్జ్ మంత్రులు, అధికారులను ఆదేశించారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో అధికారులు నిత్యం సమన్వయం చేసుకోవాలని, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న జిల్లాలకు సిబ్బందిని ముందుగానే పంపించాలని సూచించారు. రెడ్ అలర్ట్ జారీ చేయబడిన జిల్లాల్లో సీనియర్ అధికారులను ప్రత్యేకంగా

మిగతా 2లో


2లో


## అమిత్ షాను పొగిడారని రగడ.. కేరళలో చర్చి, సీపీఎం మధ్య మాటల యుద్ధం!

- ఛత్తీస్‌గఢ్‌లో నన్‌ల విడుదలకు సాయపడిన అమిత్ షా
- కేంద్ర మంత్రిని ప్రశంసించిన తలస్సేరి ఆర్చ్‌బిషప్
- ఆర్చ్‌బిషప్‌ను అవకాశవాదిగా పేర్కొన్న సీపీఎం కార్యదర్శి
- సీపీఎం వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన క్యాథలిక్ చర్చి
- పాలక పార్టీ, చర్చి మధ్య ముదిరిన మాటల యుద్ధం

## గట్టు వామనరావు దంపతుల హత్య.. సుప్రీంకోర్టు కీలక తీర్పు


2లో

- న్యాయవాద దంపతుల హత్య కేసును సీబీఐకి అప్పగించాలని తీర్పు
- సీబీఐకి అప్పగిస్తే అభ్యంతరం లేదన్న తెలంగాణ ప్రభుత్వం
- 2021 ఫిబ్రవరి 17న వామనరావు దంపతుల హత్య



## మూడురోజులు ప్రజలు బయటకు రావొద్దు.. వర్షాలపై హైడ్రా కీలక హెచ్చరికలు..


**హైదరాబాద్ :** మూడురోజుల పాటు ప్రజలకు బయటకు రావొద్దని హైడ్రా హెచ్చరించింది. బుధవారం నుంచి మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ ఈ మేరకు కీలక సూచనలు చేసింది. ఈ నెల 13 నుంచి 15 వరకు నగర పరిధిలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. మేడ్చల్ జిల్లాతో పాటు సైబరాబాద్ పరిధిలోనూ వర్షాలుంటాయని తెలిపింది. పలుచోట్ల పది నుంచి 15 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని, మరికొన్ని చోట్ల 20 సెంటీమీటర్ల వరకు వర్షాపాతం ఉంటుందని పేర్కొంది. ఈ క్రమంలో మూడురోజులు ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని సోషల్ మీడియా వేదికగా సూచించింది. ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరింది. ప్రయాణాలు చేసేవారు జాగ్రత్తగా ఉండాలని.. అనవసరమైన ప్రయాణాలకు దూరంగా ఉండాలని సూచించింది. అత్యవసర సమయాల్లో సహాయం కోసం


మిగతా 2లో

## అమరావతి పనులు రికార్డు సమయంలో
# పూర్తి కావాలి

- అమరావతి నిర్మాణ పనుల పురోగతిపై సీఎం సమీక్ష
- మొత్తం రూ. 81,317 కోట్ల విలువైన పనులకు సీఆర్డీఏ ప్రతిపాదన
- ఇప్పటికే రూ. 50,552 కోట్ల పనులకు టెండర్లు పూర్తి
- సమీక్షకు హాజరైన మంత్రి నారాయణ, ఉన్నతాధికారులు, కాంట్రాక్టర్లు
- భవనాలు, రోడ్లు, వరద నియంత్రణ పనులపై చర్చ

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనులను రికార్డు సమయంలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిపై మంగళవారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి, పలు కీలక సూచనలు చేశారు. రాజధాని నిర్మాణాన్ని అత్యంత ప్రాధాన్య అంశంగా పరిగణించాలని, పనుల్లో జాప్యం జరగడానికి వీల్లేదని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశానికి పురపాలక శాఖ మంత్రి పి. నారాయణతో పాటు సీఆర్డీఏ, ఏడీసీకి చెందిన ఉన్నతాధికారులు, నిర్మాణ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లు హాజరయ్యారు. రాజధాని నిర్మాణంలో ఎదురవుతున్న సవాళ్లు, పనుల ప్రస్తుత దశపై ముఖ్యమంత్రి వారితో చర్చించారు. అమరావతిలో చేపట్టాల్సిన పనుల వివరాలను అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు.





రాజధానిలో మొత్తం రూ. 81,317 కోట్ల విలువైన పనులను చేపట్టాలని సీఆర్డీఏ ప్రతిపాదించగా, ఇప్పటివరకు రూ. 50,552 కోట్ల విలువైన పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. ప్రధానంగా భవన నిర్మాణాలు, ల్యాండ్ పూలింగ్ స్కీమ్ (ఎల్పీఎస్) పరిధిలో మౌలిక సదుపాయాల కల్పన, ప్రధాన రహదారులు, డక్టుల వంటి ట్రంక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ పనులతో పాటు వరద నియంత్రణ పనుల పురోగతిని సీఎం సమీక్షించారు. నిర్దేశిత లక్ష్యాల మేరకు పనుల్లో వేగం పెంచి, నాణ్యత విషయంలో ఏమాత్రం

మిగతా 2లో



2లో

## గుజరాత్‌లోని రిలయన్స్ రిఫైనరీని టార్గెట్ చేస్తాం:
# అసిమ్ మునీర్ హెచ్చరిక

- రిలయన్స్ జామ్‌నగర్ రిఫైనరీని లక్ష్యంగా చేసుకుంటామన్న పాక్ ఆర్మీ చీఫ్
- అమెరికా పర్యటనలో జనరల్ అసీమ్ మునీర్ వివాదాస్పద వ్యాఖ్యలు
- ఇది అణు బెదిరింపేనని తీవ్రంగా స్పందించిన భారత విదేశాంగ శాఖ
- ఉగ్రదాడి తర్వాత ఇరు దేశాల మధ్య పెరిగిన ఉద్రిక్తతల నేపథ్యంలో వ్యాఖ్యలు

## వీధి కుక్కలపై సుప్రీంకోర్టు ఆదేశాలు...

# రాహుల్ గాంధీ తీవ్ర అభ్యంతరం

ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలోని వీధి కుక్కలన్నింటినీ వెంటనే పట్టుకుని షెల్టర్లకు తరలించాలంటూ సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ ఆదేశాలపై లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ తీవ్రంగా స్పందించారు. ఇది దశాబ్దాలుగా అనుసరిస్తున్న మానవతా, శాస్త్రీయ విధానాలకు తిరోగమనమని ఆయన మంగళవారం నాడు విమర్శించారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా రాహుల్ గాంధీ తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. "ఈ మూగజీవాలు తొలగించాల్సిన సమస్యలు కావు. అన్నింటినీ ఒకేసారి తరలించడం క్రూరమైన, అవివేకమైన చర్య. షెల్టర్లు, సంతాన నియంత్రణ (స్టెరిలైజేషన్), వ్యాక్సినేషన్, సామాజిక సంరక్షణ ద్వారా వీధులను సురక్షితంగా ఉంచవచ్చు. ప్రజల భద్రత, జంతు సంక్షేమం రెండూ సమాంతరంగా సాధ్యమే" అని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, ప్రజల భద్రత, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులపై కుక్కల దాడుల గురించి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు, సోమవారం ఈ ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ జేబీ పార్ధీవాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం పరిస్థితి తీవ్రంగా ఉందని వ్యాఖ్యానించింది. ఢిల్లీ, నోయిడా, గురుగ్రామ్, ఘజియాబాద్‌లోని మున్సిపల్ కార్పొరేషన్లు వెంటనే ఈ ప్రక్రియను ప్రారంభించాలని ఆదేశించింది. షెల్టర్లు లేనిచోట తక్షణమే నిర్మించి, 8 వారాల్లోగా నివేదిక సమర్పించాలని స్పష్టం చేసింది. కుక్కల తరలింపును అడ్డుకునే సంస్థలు లేదా వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే జంతు హక్కుల కార్యకర్తలు, జంతు ప్రేమికులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం ఇండియా గేట్ వద్ద ఆందోళనకు దిగిన పలువురిని ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ తీర్పు దిగ్భ్రాంతికరమని, జంతు జనన నియంత్రణ చట్టానికి విరుద్ధమని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ యానిమల్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్స్ , పెటా వంటి సంస్థలు ఆరోపించాయి. కుక్కలను వాటి ప్రాంతాల నుంచి తరలిస్తే, ఆ ప్రదేశంలోకి వ్యాక్సిన్లు వేయని కొత్త కుక్కలు వచ్చి చేరతాయని, దీనివల్ల సమస్య మరింత పెరుగుతుందని ఆ సంస్థలు వాదిస్తున్నాయి. ఈ తీర్పుపై నివాస సంక్షేమ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తుండగా, జంతు ప్రేమికులు మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

## 'కాల్చి పారేస్తా' అన్న పులివెందుల

# డీఎస్పీపై అంబటి రాంబాబు ఫైర్

పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలు ముగిశాయి. సాయంత్రం 5 గంటల సమయానికి క్యూలైన్లలో ఉన్న ఓటర్లను మాత్రమే ఓటు వేసేందుకు లోపలకు అనుమతించారు. పోలింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్సులను భారీ భద్రత మధ్య కడపకు తరలించనున్నారు. మరోవైపు, పోలింగ్ జరుగుతున్న సమయంలో పులివెందులలోని వైసీపీ కార్యాలయానికి ఆ పార్టీ ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి వచ్చారు.
ఈ క్రమంలో అవినాశ్ ను పోలీసులు వైసీపీ కార్యాలయంలోనే నిర్బంధించారు. దీంతో, అక్కడకు పెద్ద సంఖ్యలో చేరుకున్న వైసీపీ కార్యకర్తలు హంగామా సృష్టించారు. ఈక్రమంలో అక్కడి నుంచి వెళ్లిపోవాలని కార్యకర్తలను డీఐజీ కోయ ప్రవీణ్ ఆదేశించారు.
దీంతో, వైసీపీ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో, అక్కడే ఉన్న పులివెందుల డీఎస్పీ మురళి నాయక్ వైసీపీ కార్యకర్తలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. "కాల్చిపడేస్తా నా కొ..కా.. నువ్వు తాగి మాట్లాడొద్దు... ఏమనుకుంటున్నావ్.. యూనిఫాం ఇక్కడ" అంటూ గట్టిగా హెచ్చరించారు.
డీఎస్పీ వ్యాఖ్యలపై వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఫైర్ అయ్యారు. పోలీసు ఉద్యోగం ఇచ్చింది ప్రజలను కాల్చిపారేయడానికా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డీఐజీ ప్రవీణ్ అండగా ఉన్నారని అహంకారమా? అని మండిపడ్డారు. కార్యాలయంలో ఓవైపు ఎంపీ ఉండగానే... బయట కార్యకర్తలను కాల్చిపారేస్తాను అనడం డీఎస్పీ అహంకారానికి నిదర్శనమని అన్నారు. టీడీపీని గెలిపించడానికే ఖాకీ దుస్తులు వేసుకున్నారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖాకీ బదులు పచ్చ చొక్కాలు వేసుకుంటే బాగుంటుందని ఎద్దేవా చేశారు. కేవలం రెండు జడ్పీటీసీల కోసం చంద్రబాబు ఇంత దారుణాలకు ఒడిగట్టాలా? అని అంబటి ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని చంద్రబాబు వందేళ్ల వెనుకకు తీసుకెళ్లారని మండిపడ్డారు. చంద్రబాబు ప్రారంభించిన ఈ సంప్రదాయం ఆయనను, ఆయన కుమారుడిని వెంటాడదా? అని వ్యాఖ్యానించారు. ఈరోజు జరిగిన పరిణామాలతో వైసీపీ కార్యకర్తల గుండెలు మండిపోతున్నాయని చెప్పారు.

## గుజరాత్‌లోని రిలయన్స్ రిఫైనరీని

# టార్గెట్ చేస్తాం: అసిమ్ మునీర్ హెచ్చరిక


పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసీమ్ మునీర్ తన అమెరికా పర్యటనలో భారత్‌పై తీవ్రమైన వ్యాఖ్యలు చేస్తూ కవ్వింపులకు పాల్పడుతున్నారు. గుజరాత్‌లోని జామ్‌నగర్ లో ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) రిఫైనరీని లక్ష్యంగా చేసుకుంటామని బెదిరించారు. ఈ రిఫైనరీ ప్రపంచంలోనే అతిపెద్ద సింగిల్-సైట్ రిఫైనింగ్ కాంప్లెక్స్‌గా గుర్తింపు పొందింది. అమెరికాలోని ఫ్లోరిడాలో జరిగిన ఒక విందు సమావేశంలో, మునీర్ ఆర్ఐఎల్ ఛైర్మన్ ముఖేష్ అంబానీ చిత్రంతో పాటు ఖురాన్ శ్లోకాన్ని ప్రస్తావిస్తూ ఒక సోషల్ మీడియా పోస్ట్‌ను ప్రస్తావించారు. అంతేకాదు, భారత్ కు అణు హెచ్చరికలు కూడా చేశారు.
అమెరికా నేలపై నుంచి మునీర్ చేసిన ఈ వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ వ్యాఖ్యలు పాకిస్థాన్ యొక్క యుద్ధోన్మాద వైఖరిని స్పష్టంగా చూపిస్తున్నాయని భారత్ అభిప్రాయపడింది. కాగా, మునీర్ న్యూక్లియర్ వార్నింగ్ నేపథ్యంలో... భారత్, పాకిస్థాన్ దేశాల సైనిక, అణు సామర్థ్యంపై చర్చ మొదలైంది.

**సైనిక బలం: భారత్ ఆధిపత్యం**

ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్ట్రాటజిక్ స్టడీస్ ప్రకారం, భారత్ సైనిక బలం పాకిస్థాన్ కంటే చాలా ఎక్కువ. భారత్‌లో సుమారు 14 లక్షల మంది సక్రియ సైనిక సిబ్బంది ఉన్నారు, వీరిలో 12.3 లక్షలు ఆర్మీ, 75,500 నౌకాదళం, 1,49,900 వైమానిక దళం, మరియు 13,350 కోస్ట్ గార్డ్‌లో ఉన్నారు. దీనికి విరుద్ధంగా, పాకిస్థాన్‌లో 7 లక్షల కంటే తక్కువ సైనిక సిబ్బంది ఉన్నారు. 5,60,000 మంది ఆర్మీ, 70,000 మంది వైమానిక దళం, మరియు 30,000 మంది నౌకాదళంలో ఉన్నారు. అంతేకాక, భారత్‌లో 25 లక్షల మంది పారామిలటరీ బలగాలు ఉండగా, పాకిస్థాన్‌లో కేవలం 5 లక్షల మంది మాత్రమే ఉన్నారు.

**న్యూక్లియర్ సామర్థ్యం: భారత్ ముందంజ**

రెండు దేశాలు న్యూక్లియర్ ఆయుధాలను కలిగి ఉన్నప్పటికీ, గత 20 ఏళ్ల గణాంకాలను పరిశీలిస్తే... భారత్‌లో 180 న్యూక్లియర్ వార్‌హెడ్‌లు ఉండగా, పాకిస్థాన్‌లో 170 ఉన్నాయని అంచనా. భారత్ అగ్ని-5 క్షిపణులు బహుళ లక్ష్యాలను ఒకేసారి ఛేదించగల మల్టిపుల్ ఇండిపెండెంట్లీ టార్గెటబుల్ రీఎంట్రీ వెహికల్స్ (ఎంఐఆర్‌వీ) సాంకేతికతను కలిగి ఉన్నాయి. అగ్ని-5 రేంజ్ 5,000 నుంచి 8,000 కి.మీ. వరకు ఉండగా, పాకిస్థాన్ యొక్క షాహీన్-3 క్షిపణి రేంజ్ 2,750 కి.మీ. మాత్రమే.



## మూడురోజులు ప్రజలు బయటకు రావొద్దు.. వర్షాలపై హైడ్రా కీలక హెచ్చరికలు..

040 29560521, 9000113667, 9154170992 హెల్ప్‌లైన్ నంబర్లలో సంప్రదించాలని కోరింది. హైదరాబాద్ నగరంలో ఇటీవల వరుసగా వర్షాలు దంచికొడుతున్నాయి. దాంతో రోడ్లపైకి వరద పోటెత్తుతుంది. లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు చేరుతుంది. అదే సమయంలో ట్రాఫిక్‌కు తీవ్రంగా అంతరాయం కలుగుతున్న విషయం తెలిసిందే. రాగల నాలుగు రోజులు వర్షాలు కొనసాగే అవకాశం ఉందన్న వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు సైతం కంపెనీలకు కీలక సూచనలు చేసింది. ఉద్యోగులకు ఎర్లీ లాగ్ అవుట్‌తో పాటు సాయంత్రం షిఫ్ట్ సమయాల్లో పని చేసే ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోం ఇవ్వాలని సూచించింది. ఈ మేరకు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు అడ్వైజరీ చేశారు. కంపెనీలు ఉద్యోగులకు మధ్యాహ్నం 3 గంటల నుంచి ఇండ్లకు వెళ్లేందుకు త్వరగా లాగవుట్ అవకాశం ఇవ్వాలని, సాయంత్రం డ్యూటీలు ఉన్న వారికి వర్క్ ఫ్రమ్ హోం ఇవ్వాలని కోరింది. దాంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఉండవని తెలిపింది.

## గట్టు వామనరావు దంపతుల హత్య.. సుప్రీంకోర్టు కీలక తీర్పు

తెలంగాణలో నాలుగేళ్ల క్రితం సంచలనం సృష్టించిన గట్టు వామనరావు దంపతుల హత్య కేసులో సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసు విచారణను సీబీఐకి అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. సీబీఐ విచారణకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలియజేసింది. మరోవైపు, వామనరావు దంపతుల మరణ వాంగ్మూలం వీడియో అసలుదేనని ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్) నివేదిక స్పష్టం చేసింది. ఈ నివేదికను రాష్ట్ర ప్రభుత్వం కోర్టుకు సమర్పించింది. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు, ఈ కేసును సీబీఐకి అప్పగించాలని ఆదేశించింది. న్యాయవాదులైన గట్టు వామనరావు, ఆయన భార్య 2021 ఫిబ్రవరి 17న పెద్దపల్లి జిల్లాలోని కల్వచర్ల వద్ద కారులో వెళుతుండగా దారుణ హత్యకు గురయ్యారు. వామనరావు దంపతుల హత్య కేసును సీబీఐకి అప్పగించాలని కోరుతూ వామనరావు తండ్రి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు సానుకూలంగా స్పందించింది.

## హైదరాబాద్, సికింద్రాబాద్ సహా దేశంలోని

# 6,115 రైల్వే స్టేషన్లలో ఫ్రీ వైఫై సేవలు

**హైదరాబాద్ :** దేశంలోని రైల్వే ప్రయాణికులకు భారతీయ రైల్వే శుభవార్త అందించింది. కేంద్ర ప్రభుత్వ 'డిజిటల్ ఇండియా' కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో దేశవ్యాప్తంగా 6,115 రైల్వే స్టేషన్లలో ఉచిత వైఫై సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ నెల 8న రాజ్యసభలో అధికారికంగా వెల్లడించారు. రాజ్యసభ ఎంపీ స్వాతి మాలివాల్ అడిగిన ప్రశ్నకు మంత్రి అశ్విని వైష్ణవ్ లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. "దేశంలోని దాదాపు అన్ని రైల్వే స్టేషన్లలో టెలికాం సంస్థలు 4జీ/5జీ సేవలను అందిస్తున్నాయి. ప్రయాణికులు ఈ నెట్‌వర్క్‌లను డేటా కనెక్టివిటీ కోసం ఉపయోగించుకుంటున్నారు. దీనికి అదనంగా, ప్రయాణికుల సౌకర్యార్థం 6,115 స్టేషన్లలో ఉచిత వైఫై సౌకర్యాన్ని కూడా కల్పించాం" అని ఆయన తన ప్రకటనలో స్పష్టం చేశారు. రైల్‌టెల్ సంస్థ ఆధ్వర్యంలో 'రైల్‌వైర్' పేరుతో ఈ ఉచిత వైఫై సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉచిత వైఫై సేవలు అందుబాటులో ఉన్న ప్రధాన స్టేషన్ల జాబితాలో సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ స్టేషన్లు కూడా ఉన్నాయి. వీటితో పాటు న్యూఢిల్లీ, ముంబై సెంట్రల్, చెన్నై సెంట్రల్, హౌరా, బెంగళూరు (యశ్వంత్‌పుర్), అహ్మదాబాద్, భోపాల్, పుణె, భువనేశ్వర్, అమృత్‌సర్, ఎర్నాకుళం, ప్రయాగ్‌రాజ్ వంటి అనేక నగరాల్లోని స్టేషన్లలో కూడా ఈ సౌకర్యం కల్పించారు. ప్రయాణికులు తమ స్మార్ట్‌ఫోన్లలో వైఫై ఆప్షన్ ద్వారా 'రైల్‌వైర్' నెట్‌వర్క్‌ను ఎంచుకుని, తమ మొబైల్ నంబర్‌ను నమోదు చేయాలి. అనంతరం ఫోన్‌కు వచ్చే ఓటీపీని ఎంటర్ చేయడం ద్వారా ఉచిత ఇంటర్నెట్‌ను ఉపయోగించుకోవచ్చు. ఈ సేవలతో ప్రయాణికులు స్టేషన్ ప్రాంగణంలో ఉన్నప్పుడు ఆన్‌లైన్ పనులు చేసుకోవడానికి, వీడియోలు చూడటానికి వీలు కలుగుతుంది.

## అమిత్ షాను పొగిడారని రగడ..

# కేరళలో చర్చి, సీపీఎం మధ్య మాటల యుద్ధం!

కేంద్ర హోంమంత్రి అమిత్ షాను ప్రశంసించినందుకు కేరళలో అధికార సీపీఎం, క్యాథలిక్ చర్చి మధ్య తీవ్ర వివాదం చెలరేగింది. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా పెద్ద దుమారాన్ని రేపగా, చర్చి వర్గాలు తీవ్రంగా స్పందించి ఎదురుదాడికి దిగాయి. ఈ పరిణామంతో కేరళ రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.

**అసలేం జరిగింది?**

ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో తప్పుడు ఆరోపణలతో ఇద్దరు క్రిస్టియన్ నన్‌లను అరెస్ట్ చేశారు. ఈ విషయంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా జోక్యం చేసుకుని వారి విడుదలకు సహకరించారు. దీనిపై తలస్సరీ ఆర్చ్‌బిషప్ మార్ జోసెఫ్ పంప్లానీ, అమిత్ షాకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రశంసించారు. అయితే, ఆర్చ్‌బిషప్ తీరుపై సీపీఎం రాష్ట్ర కార్యదర్శి ఎం.వి. గోవిందన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నన్‌ల అరెస్ట్ సమయంలో బీజేపీని విమర్శించి, బెయిల్ వచ్చిన తర్వాత అమిత్ షాను పొగడటం ఆర్చ్‌బిషప్ అవకాశవాదానికి నిదర్శనమని ఆయన ఆరోపించారు.

**తీవ్రంగా స్పందించిన చర్చి వర్గాలు**

గోవిందన్ వ్యాఖ్యలపై కేరళ క్యాథలిక్ కాంగ్రెస్, తలస్సరీ ఆర్చ్‌డయాసిస్ తీవ్రంగా మండిపడ్డాయి. గోవిందన్ వ్యాఖ్యలు ఆయన హోదాకు తగనివని, అవివేకంతో కూడుకున్నవని కేరళ క్యాథలిక్ కాంగ్రెస్ ప్రతినిధి ఫాదర్ ఫిలిప్ కవియిల్ విమర్శించారు. "గోవిందన్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటారో లేదో ఆయన ఇష్టం. కానీ, పినరయి విజయన్ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావాలా వద్దా అనే విషయం కూడా ఆయన ఆలోచించుకోవాలి" అంటూ తీవ్ర హెచ్చరిక చేశారు.
తలస్సరీ ఆర్చ్‌డయాసిస్ కూడా ఘాటుగా స్పందించింది. బిషప్‌లు సీపీఎం పార్టీ ప్రధాన కార్యాలయం ఏకేజీ సెంటర్ ఆదేశాల ప్రకారం నడుచుకోవాలా అని ప్రశ్నించింది. కేంద్ర ప్రభుత్వం చేసిన సహాయానికి కృతజ్ఞతలు చెప్పడం తమ బాధ్యత అని స్పష్టం చేసింది. 'అవకాశవాది' అనే పదం గోవిందన్‌కే సరిగ్గా సరిపోతుందని, ఆయన వ్యక్తిగత బలహీనతలను ఇతరులకు ఆపాదించవద్దని హితవు పలికింది. గోవిందన్ వ్యాఖ్యలు ఆయన ప్రతిష్ఠకే కాకుండా, పార్టీకి, ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు కూడా రాజకీయంగా ఇబ్బందులు తెచ్చిపెడుతున్నాయని హెచ్చరించింది.

## రేపు సికింద్రాబాద్ పరిధిలో

# విద్యుత్ సరఫరాకు అంతరాయం..!

**బేగంపేట్, ఆగస్టు 12:** విద్యుత్ లైన్‌లలో తలెత్తిన సాంకేతిక లోపాల కారణంగా సికింద్రాబాద్ ప్యారడైజ్ ఏడీఈ కార్యాలయం పరిధిలో నిర్దేశించిన సమయాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ అధికారులు తెలిపారు. డివిజన్‌లోని బన్సీలాల్‌పేట్, మోండామార్కెట్ సబ్‌స్టేషన్‌ల పరిధిలోని రేపు (బుధవారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని చెప్పారు. ప్రధానంగా ఓల్డ్ జైల్‌ఖాన ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు ఓల్డ్ జైలు ఖాన, సిటీలైట్ హోటల్, విక్టోరియా రాణిగంజ్, అంజయ్య కాంప్లెక్స్ ప్రాంతాలు, అలాగే కేవీ పాలిక బజార్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పాలికబజార్, సౌత్ ఇండియా చర్చ్, ప్రకాష్ ఆసుపత్రి ఏరియా, అఫ్జల్ అల్లావుద్దీన్ క్రిస్టల్ ప్లాజా ఏరియా ప్రాంతాల్లో విద్యుత్ నిలిపి వేయనున్నట్టు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

## అమరావతి పనులు రికార్డు సమయంలో పూర్తి కావాలి

రాజీ పడకుండా ముందుకు సాగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.
ఆంధ్రప్రదేశ్‌కు సెమీ కండక్టర్ యూనిట్ కేటాయించిన కేంద్రం
కేంద్ర కేబినెట్ నిర్ణయం ఆమోదం
ఏర్పాటు చేయనున్న దక్షిణ కొరియాకు చెందిన అపాక్ట్ కంపెనీ
రూ. 468 కోట్ల భారీ పెట్టుబడితో ప్లాంట్ నిర్మాణం
కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ఫోన్ చేసి ధన్యవాదాలు తెలిపిన సీఎం
మొబైల్స్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల కోసం చిప్స్ ఉత్పత్తి
ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో ఒక కీలక ముందడుగు పడింది. రాష్ట్రంలో సెమీ కండక్టర్ యూనిట్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. కేంద్ర కేబినెట్ తీసుకున్న ఈ కీలక నిర్ణయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్ర ఎలక్ట్రానిక్స్ తయారీ రంగానికి కొత్త ఊపు వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.వివరాల్లోకి వెళితే, దక్షిణ కొరియాకు చెందిన ప్రముఖ సంస్థ 'అపాక్ట్ కంపెనీ లిమిటెడ్' ఆంధ్రప్రదేశ్‌లో ఈ సెమీ కండక్టర్ యూనిట్‌ను నెలకొల్పనుంది. ఇందుకోసం కంపెనీ సుమారు రూ. 468 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్లాంట్‌లో మొబైల్ ఫోన్లు, సెట్-టాప్ బాక్సులు, ఆటోమోటివ్ ఈసీయూలు, గృహ వినియోగ ఎలక్ట్రానిక్ పరికరాలకు అవసరమైన సెమీ కండక్టర్ చిప్స్‌ను ఉత్పత్తి చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ యూనిట్‌ను రాష్ట్రానికి కేటాయించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు నేరుగా ఫోన్ చేసి మాట్లాడారు. రాష్ట్రానికి సెమీ కండక్టర్ యూనిట్‌ను మంజూరు చేసినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి తన తరఫున, రాష్ట్ర ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ పరిశ్రమ రాకతో రాష్ట్రంలో సాంకేతిక నైపుణ్యం పెరగడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

## ఐటీ ఉద్యోగులు ఇంటి నుంచి పని చేసేలా చూడాలి:

# భారీ వర్షాలపై రేవంత్ రెడ్డి సమీక్ష

నియమించాలని ఆయన అన్నారు. వర్షాలు, వరదల గురించిన సమాచారాన్ని మీడియా ద్వారా ప్రజలకు చేరవేయాలని ముఖ్యమంత్రి సూచించారు. వరదలపై ఫిర్యాదుల స్వీకరణకు టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేయాలని అన్నారు. హైదరాబాద్ నగరంలో వరదల పరిస్థితిపై హైడ్రా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యాసంస్థలకు సెలవుల విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రాణ, ఆస్తి, పశు సంపద నష్టం జరగకుండా చూడాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.

## నిమ్మకాయలను వాడిన తరువాత నిమ్మతొక్కలను పడేయకండి..

### వాటితో ఎన్నో లాభాలు ఉంటాయి..!



**నిమ్మకాయలను మనం తరచూ ఉపయోగిస్తూనే ఉంటాం. నిమ్మకాయల నుంచి రసాన్ని తీసి వాడుతుంటాం. దీన్ని కొందరు నేరుగా తాగుతారు. లేదా రకరకాల పానీయాల్లో కలిపి తాగుతారు. అలాగే వంటల్లోనూ వేస్తుంటాం. నిమ్మరసం తీసిన తరువాత నిమ్మ తొక్కలను పడేస్తుంటారు. కానీ నిమ్మతొక్కల్లోనూ అనేక పోషకాలు ఉంటాయి. ఇవి కూడా మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. నిమ్మతొక్కలను ఎండబెట్టి పొడి చేసి దాన్ని నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తీసుకోవచ్చు. లేదా ఆ పొడితో ఫేస్ ప్యాక్, హెయిర్ ప్యాక్ వంటివి తయారు చేసి కూడా వాడుకోవచ్చు. ఇలా నిమ్మ తొక్కలను వాడడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. నిమ్మతొక్కల్లోనూ మన శరీరానికి ఉపయోగపడే పోషకాలు అనేకం ఉన్నాయి. అనేక విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఈ తొక్కల్లో ఉంటాయి. ఇవి మనకు అనేక లాభాలను అందిస్తాయి.**

**గుండె ఆరోగ్యానికి..**

నిమ్మతొక్కలో విటమిన్ సి తోపాటు యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఫ్లేవనాయిడ్స్, లైమోనీన్, హెస్పెరెడిన్, రుటిన్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఈ తొక్కల్లో అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలించేందుకు సహాయం చేస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గిపోతుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. నిమ్మతొక్కల్లో ఉండే ఫ్లేవనాయిడ్స్, పాలిఫినాల్స్ గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇవి శరీరంలోని ఎల్‌డీఎల్ (చెడు కొలెస్ట్రాల్)ను తగ్గించి హెచ్‌డీఎల్ (మంచి కొలెస్ట్రాల్) ను పెంచుతాయి. అలాగే ట్రై గ్లిజరైడ్స్ లెవల్స్ కూడా తగ్గుతాయి. దీని వల్ల రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. నిమ్మతొక్కల్లో ఉండే పొటాషియం శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి ఈ తొక్కలు ఎంతో మేలు చేస్తాయి. ఈ తొక్కల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో అంతర్గతంగా వచ్చే వాపులను తగ్గిస్తాయి. దీంతో రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. గుండె పోటు రాకుండా అడ్డుకోవచ్చు.

**రోగ నిరోధక శక్తికి..**

నిమ్మతొక్కల్లో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉన్న కారణంగా రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. దీంతో ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. ముఖ్యంగా సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. నిమ్మతొక్కల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్దకాన్ని తగ్గిస్తుంది. పొట్టలో ఉండే అసౌకర్యాన్ని తొలగిస్తుంది. గ్యాస్, కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభించేలా చేస్తుంది. నిమ్మతొక్కలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. అందువల్ల దీన్ని మీరు రోజూ వాడే పేస్ట్‌లో కలిపి దాంతో దంతాలను తోమితే నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. దీని వల్ల నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి.

**క్యాన్సర్ రాకుండా..**

నిమ్మ తొక్కలో డి లైమోనీన్ అనే సమ్మేళనం అధికంగా ఉంటుంది. ఇది యాంటీ క్యాన్సర్ లక్షణాలను కలిగి ఉంటుందని సైంటిస్టుల అధ్యయనంలో తేలింది. నిమ్మ తొక్కలను తరచూ వాడడం వల్ల శరీరంలో ఉండే క్యాన్సర్ కణాలు నాశనం అవుతాయి. దీంతో క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. నిమ్మతొక్కను ఎండబెట్టి పొడిలా చేసి అందులో నీళ్లను కలిపి ముఖానికి వాడితే ముఖంపై ఉండే మొటిమలు, ముడతలు, మచ్చలు తొలగిపోతాయి. ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. ఇలా నిమ్మతొక్కలను వాడితే అనేక లాభాలను పొందవచ్చు.

సత్యమేవ జయతే

బుధవారం13 ఆగస్టు 2025

## రాజ్యాంగ పరిరక్షణకై చలో హైదరాబాద్.



సత్యమేవ జయతే హత్నూర : ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంఘాల సమైక్య ఆధ్వర్యంలో ఈనెల ఆగస్టు 17న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సామాజిక ఉద్యమ నాయకులు, మాజీ ఎంపిటిసి మీనంపల్లి కిషన్ రావు పిలుపునిచ్చారు. మంగళవారం మండల విలేకరులతో ఆయన మాట్లాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మనువాదుల కుట్రల నుండి ఏ విధంగా కాపాడుకోవాలో, భవిష్యత్తు కార్య చరణ ప్రణాళిక, అంబేద్కర్ వాదుల రూపకల్పన సదస్సు కార్యక్రమం హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నేషనల్ చైర్మన్ ఉదిత్ రాజు హాజరు కానున్నట్లు తెలిపారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అనే అంశంపై అఖిల భారత ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల సభకి ఆధ్వర్యంలో ఈ నెల 17న ఉదయం సదస్సును ఏర్పాటు చేశారు. ఏళ్లుగా దేశాన్ని పాలిస్తున్న మనువాద పాలకులు క్రమేపి రాజ్యాంగాన్ని నీరుగార్చి బహుజనుల మనుగడకు ముప్పు వాటిల్ల చేస్తున్నారని, అన్ని రంగాలు సమగ్ర అభివృద్ధి చెందేలా అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ఉద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ సదస్సు కార్యక్రమంలో జిల్లాలోని దళిత ఉద్యమకారులు, ఉపాధ్యాయ, మహిళలు యువజన విద్యార్థి కార్మిక కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని చలో హైదరాబాద్ విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

### హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రవేశానికి ఎంపికైన విద్యార్థులు..

### విద్యార్థుల ప్రవేశానికి డ్రా తీసిన జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్..



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా ప్రతినిధి:వికారాబాద్ జిల్లా లోని ఎస్ టి పేద విద్యార్థులకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా సహాయ కలెక్టర్ ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరం నకు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రవేశం 1వ తరగతి ప్రవేశం కొరకు (4) గురు విద్యార్థులను డ్రా తీయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కలెక్టర్ ఎం.సుదీర్ బాబు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి పి.కమలాకర్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు జి.సుందర్ రాజు మరియు ఎస్.విక్రం సింగ్ మరియు జూనియర్ అసిస్టెంట్ ఏ.విజయ్ కుమార్ గారు పాల్గొనడం జరిగింది. దీనిలో భాగంగా (4) సీట్లకు గాను ఈ క్రింది విద్యార్థులను ఎంపిక చేయడం జరిగింది.

ఎంపిక అయిన విద్యార్థులు :

బాలికలు :-

1. హర్ష వర్ధిని సాయి అన్గోత్ %ఐ/శీ% రామకృష్ణ (%ూ ్ఘుఎ్ఖుఃఖు%),బషీరాబాద్ మండలం.
2. విస్లావత్ ప్రతిక్ష %ఐ/శీ% నరసింహా (%ూ ్ఘుఎ్ఖుఃఖు%) ధారూర్ మండలం.

బాలురు:-

3. కట్రావాత్ వైభవ్ %ూ/శీ% చందర్(%ూ ్ఘుఎ్ఖుఃఖు%), చౌడపూర్ మండలం.
4. పాత్లవత్ అభినందన్ %ూ/శీ% భాస్కర్ (%ూ ్ఘుఎ్ఖుఃఖు%) చౌడపూర్ మండలం .

పైన సూచించిన విద్యార్థులు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రవేశానికి ఎంపికైనట్లు జిల్లా అదనపు కలెక్టర్ ఓ ప్రకటనలు తెలిపారు..

## జిల్లాకు రానున్న పంచాయతి అధికారులు..

## క్లస్టర్ వారిగా ప్రణాళికలు సిద్ధం చేయాలి..





జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్..సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా : వికారాబాద్ జిల్లా కు గ్రామ పంచాయతీ అధికారులు రాబోతున్నందున క్లస్టర్ వారీగా ప్రణాళికలు సిద్ధం చేయాలనీ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు.మంగళవారం తన ఛాంబర్ లో అన్ని మండలాల తహసీల్దార్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జి పి ఓ ల నియామకం జరుగుతుంది మండలాలో క్లస్టర్ వారీగా గ్రామాలను గుర్తించి ఒక క్లస్టర్ లో ఎన్ని గ్రామాలు ఉంటాయి, వాటిని గుర్తించి ప్రణాళిక లు సిద్ధం చేయాలనీ ఆదేశించారు.మండలాల తహసీల్దార్ లు అందరు మీ పరిధిలో ఉండే మీ సేవ సెంటర్ లను తనిఖీ చేయాలనీ, సెంటర్ లలో జరిగే పనులపై వివరాలు సేకరించాలని ఆదేశించారు.

ఈ సమావేశం లో ఆర్ డి ఓ వాసు చంద్ర, అన్ని మండలాల వికారాబాద్ తహసీల్దార్ లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు..

# లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కిన సుజాత

### వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ లో ఏసీబీ కలకలం

### ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు సేవ చేయాలి

### లంచం డిమాండ్ చేయడం తగదు

### ఏసీబీ డిఎస్పి ఆనంద్ కుమార్

సత్యమేవ జయతే, వికారాబాద్ ప్రతినిధి వికారాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో లంచం వ్యవహారం చోటుచేసుకుంది. రెవెన్యూ సెక్షన్‌లో పనిచేస్తున్న సుజాత అనే మహిళా ఉద్యోగిని లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. సమాచారం మేరకు, నవాబుపేట మండల తాసిల్దార్




కార్యాలయానికి సంబంధించిన ప్రొసీడింగ్ కాపీ పంపించడానికి సుజాత 15,000 రూపాయలు లంచం డిమాండ్ చేశారు.బాధితుడు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయగా, వారు ట్రాప్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ క్రమంలో సుజాత లంచం స్వీకరిస్తున్న సమయంలో పట్టుబడింది. మొత్తం 15,000 రూపాయలు సుజాత వద్ద స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.

ఈ ఘటనపై ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు సేవ చేయాల్సింది పోయి, లంచం డిమాండ్ చేయడం తీవ్రంగా ఖండనీయమని తెలిపారు. కేసు నమోదు చేసి, మరిన్ని వివరాల కోసం దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు.

# రాబోయె 72 గంటలు అందరూ అప్రమత్తంగా ఉండాలి

# .లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి




### సీఎం రేవంత్ రెడ్డి. అధికారుల ఆదేశం...

సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..ఎక్కడ ఏం జరిగినా సమాచారం కంట్రోల్ రూం కు చేరేలా చూడాలి ,ముంపు ప్రాంతాల్లో ప్రజలను సురక్షితప్రాంతాలకు తరలించాలి,ఎక్కడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగడానికి వెళ్లేదు,సహాయక చర్యలకు అవసరమైన నిధులు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర ముఖ్య మంత్రి అనుముల రేవంత్ రెడ్డి గారు సూచించారు.

మంగళవారం సాయంత్రము హైదరాబాద్ నుండి రాబోయే భారీ వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జి మంత్రులు, కలెక్టర్ లకు అధికారులకు సూచించారు.విద్యుత్ శాఖ అధికారులు ఎక్కడికక్కడ అప్రమత్తంగా ఉండాలి .

మొబైల్ జనరేటర్లు సిద్ధంగా ఉంచుకోవాలి .డ్రైనేజ్ వ్యవస్థను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి .

అత్యధిక వర్షాలు పడే ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలి .

గతంలో ఖమ్మంలో 2 గంటల్లో 42 సెం.మీ వర్షం పడింది .

అలాంటి పరిస్థితులను కూడా ఎదుర్కొనేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలి.

ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేసి 24 గంటలు



అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి .హైదరాబాద్ లో ప్రమాద స్థాయికి నీరు చేరిన చోట ప్రజలు వెళ్లకుండా పోలీసు సిబ్బంది అలెర్ట్ చేయాలీ .వర్షాల నేపథ్యంలో మూడు కమిషనరేట్ లలో ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సహకారం తీసుకోవాలి .వర్షాలు, వరదల పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఎఫ్ఎం రేడియోలలో అలర్ట్ చేయాలి .మన వ్యవస్థలో 24 గంటల్లో 2 సీఎం.మీ వర్షం ను దృష్టిలో ఉంచుకొని పట్టణాలు నిర్మాణం అయ్యాయి ,క్లౌడ్ బరస్ట్ సమయాల్లో పరిస్థితులను ఎదుర్కొనేలా సన్నద్ధం కావాలి .పరిస్థితులనుబట్టి స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ప్రకటించాలి .ఐటీ ఉద్యోగులు వర్క్ ఫ్రం హోమ్ చేసేలా చర్యలు తీసుకోవాలి.సాధ్యమైనంత వరకు రోడ్లపై ట్రాఫిక్ తక్కువగా ఉండేలా చూడాలి. అత్యవసర టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలి.మీడియా తప్పుడు వార్తలతో భయానక వాతావరణం సృష్టించే ప్రయత్నం చేయొద్దు .సమాచార శాఖ మీడియాకు సరైన సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలి.రాబోయే 72 గంటలు అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండి సమన్వయంతో పనిచేయాలన్నారు.

వీడియో కాన్ఫరెన్సు అనంతరము జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి మాట్లాడుతూ సి యం సూచనల మేరకు అధికారులు ,సిభ్భంది అందరు అందుబాటులో ఉండి భారి వర్షాల నేపథ్యంలో జిల్లా లో ఎలాంటి ప్రాణ నష్టం, పశువుల నష్టం, జరుగకుండా అన్ని శాఖల సమన్వయం తో పని చేయాలనీ అధికారులకు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని , 08416235291- 7995061192 నెంబర్లు ఏర్పాటు చేసి 24గంటలు సిబంది షిఫ్టుల వారిగా డ్యూటీ లో ఉంటారని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్సు లో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు,ప్రజలకు ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా చేయాలి...

### విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశం

### నిర్వహించిన పరిగి ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి..

. సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..పరిగి పట్టణంలోని ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో పరిగి ఎమ్మెల్యే %ు% డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు నియోజకవర్గంలోని విద్యుత్ సరఫరా సమస్యలపై అన్ని మండలాల విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా వివిధ మండలాల్లోని గ్రామల ప్రజలు లిఖితపూర్వకంగా తమ గ్రామాల విద్యుత్ సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకొచ్చారు.వాటిని పరిశీలించి, సంబంధిత అధికారులకు అందించి, త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండి, రైతులు మరియు ప్రజలకు ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.



## ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి గారిని కలిసిన నూతన ఏపీఎం అధికారులు..



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా. ఈ రోజు పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే %ు% డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి నివాసంలో నియోజకవర్గంలోని వివిధ మండలాలకు నూతనంగా నియమితులైన ఏపీఎం అధికారులు ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. దోమ మండల ఏ పి ఎం శోభ, పరిగి మండల ఏ పి ఎం గా రాజు, చౌడపూర్ మండల ఏ పి ఎం గా బాలకృష్ణ, అలాగే డీపీఎంగా నర్సింలు నియమితులయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, నియోజకవర్గ అభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు..

## రాష్ట్రపతికి రాఖీ కట్టిన రైతు కూతురు సౌమ్య



సత్యమేవ జయతే- పెద్దపల్లి రాష్ట్రపతికి రాఖీ కట్టిన రైతు కూతురు సౌమ్యపెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన రైతు కుమార్-కావ్య దంపతుల కుమార్తె సౌమ్య, ఎల్లంపల్లి కేజీబీవీ విద్యార్థిని, రాఖీ పండుగ సందర్భంగా ఢిల్లీలో రాష్ట్రపతికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపింది. ఈ అరుదైన అవకాశాన్ని కల్పించిన పాఠశాల యాజమాన్యం, ముఖ్యంగా ప్రిన్సిపాల్ లతకు తల్లిదండ్రులు మంగళవారం కృతజ్ఞతలు తెలిపారు.

### పురాతన భారీ చెట్టు విరిగిపడడం తో ప్రమాదం పై అధికారులకు ఆదేశాలు

### ఇచ్చిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి..



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. పరిగి పట్టణంలోని కొడంగల్ చౌరస్తా సమీపంలో గల పురాతన భారీ మర్రిచెట్టు భారీ వర్షానికి విరిగిపడింది.ఘటన సమాచారం అందుకున్న పరిగి ఎమ్మెల్యే %ు% డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు సంఘటనా స్థలాన్ని పరిశీలించి,ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని

సత్యమేవ జయతే



## రబీ 2024-25 సీజన్‌కు సంబంధించి బకాయిలో ఉన్న కస్టమ్ మిల్లింగ్ బియ్యం సి ఎం ఆర్ ను మిల్లర్లు తక్షణమే పూర్తిగా అందజేయాలని, అలాగే ఖరీఫ్ మరియు రబీ 2025-26 సీజన్లకు సంబంధించిన బియ్యం డెలివరీలను వేగవంతం చేయాలని రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ రైస్ మిల్లర్లను ఆదేశం...



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..మంగళవారం తన చాంబర్‌లో నిర్వహించిన రైస్ మిల్లర్ల జిల్లా సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మిల్లర్లు తమ మిల్లు సామర్థ్యం మేరకు సి ఎం ఆర్ బియ్యాన్ని ఎఫ్‌సీఐకి సమయానికి అందజేయాలని కోరారు.
అలాగే మిల్లర్లు తమకు అప్పగించిన ధాన్యం పరిమాణానికి తగినట్టుగా బియ్యం సరఫరా చేసుకోవాలని, తమ బాధ్యతగా భావించాలని ఆయన మిల్లర్లకు సూచించారు.
ఎఫ్‌సీఐ అధికారులు డెలివరీలకు అనుగుణంగా తగిన సంఖ్యలో గోదాములను ఏర్పాటు చేసి, జిల్లా యంత్రాంగానికి పూర్తి సహకారం అందించాలి అని పేర్కొన్నారు.గోదాముల్లో సరైన తరలింపు కోసం తగినంత మంది హమాలీలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆయన కోరారు.
, అలాగే బియ్యం నిల్వ మరియు రవాణా సదుపాయం కలిపించాలని అన్నారు.
ఈ సమావేశంలో ,డి ఎం సి ఎస్ మోహన్ కృష్ణ, డి ఎస్ ఓ సుదర్శన్ మరియు రైస్ మిల్లర్లు పాల్గొన్నారు..

## విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

**- విద్యాసామర్థ్యాల పెంపునకు కృషి చేయాలి**

**- బాలల సంఖ్యపై సమగ్ర సర్వే చేసి వాస్తవికతను నిర్ధారించాలి**

**- ఉపాధ్యాయులకు స్వయం ప్రతిపత్తిని కల్పించాలి**

**- సాధన ఎన్జీవో డైరెక్టర్ చిక్కు మురళీమోహన్**



సత్య మేవ జయతేవికారాబాద్ జిల్లా.. రాష్ట్రంలో విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని.. రాష్ట్రంలో కేవలం 32 శాతం మాత్రమే అమలవుతుందని సాధన ఎన్జీవో డైరెక్టర్ చిక్కు మురళీమోహన్ పేర్కొన్నారు. మంగళవారం వికారాబాద్ పట్టణంలోని డైట్ కళాశాలలో యాంటీ ఉ మెన్ ట్రాఫికింగ్ యూనిట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అన్వర్ పాషా, సాధన సంస్థ జిల్లా కోఆర్డినేటర్ రమేష్ యాదవ్‌తో కలిసి బాలల హక్కుల పరిరక్షణ, విద్యాసామర్థ్యాలపై సామాజిక సంస్థలకు, కార్యకర్తలకు విద్యాహక్కు చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ.. విద్యాహక్కు చట్టం సక్రమంగా అమలయ్యేందుకు ప్రభుత్వం ఒక పంచవర్ష ప్రణాళిక విధానాన్ని రూపొందించాలని తెలిపారు. విద్యా సామర్థ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర జనాభాలో బాలల జనాభా సుమారు 40 శాతానికి పైగా ఉందని, బాలల సంఖ్యపై సమగ్రమైన సర్వే నిర్వహించి, బాల కార్మికుల సంఖ్యను వాస్తవికంగా నిర్ధారించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వార్షిక బడ్జెట్లో ప్రాథమిక, మాధ్యమిక విద్యారంగాలకు 10% బడ్జెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. 18 ఏళ్లలోపు బాల బాలికలందరికీ ఉచిత నిర్బంధ విద్య అందేలా చట్ట సవరణ చేయాలని కోరారు. పాఠశాలల్లో ఉన్న ఖాళీలను గుర్తించి తక్షణమే భర్తీ చేయాలన్నారు. పిల్లలు లేరనే సాకుతో పాఠశాలను మూసే ప్రయత్నాలను విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లోని 3 నుంచి 9వ తరగతి విద్యార్థులకు రెమీడియల్ టీచింగ్ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ముఖ్యంగా ఉపాధ్యాయులకు స్వయం ప్రతిపత్తిని కల్పిస్తూ తరగతిలో అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. మండల, జిల్లా స్థాయిలో అకాడమిక్ రిసోర్స్ టీంలను ఏర్పాటు చేయాలన్నారు. విద్యారంగానికి ప్రభుత్వం పెద్దపీట వేసి.. బాలల బంగారు భవిష్యత్తుకు కృషి చేయాలని కోరారు. అనంతరం సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ రమేష్ యాదవ్, ఎహెచ్ టీయూ హెడ్ కానిస్టేబుల్ అలీమోద్దీన్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ నర్సింహులు, సఖీ సెంటర్ కోఆర్డినేటర్ యశోద, లీగల్ కౌన్సిలర్ సుమలత, షీటీం ప్రతినిధి రేష్మ, డైట్ కళాశాల సూపరింటెండెంట్ హస్సేన్ సయ్యద్, ధారూర్ మాజీ సర్పంచ్ చంద్రమౌళి, సంస్థ ప్రతినిధులు అంజయ్య, ఆసీమ, రోజా, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు..

## కంటికి రెప్పలా కార్యకర్తలను కాపాడుకుంటాం - పరిగి టీ ఆర్ ఆర్ ట్రస్ట్ చైర్మన్... డాక్టర్.రితిక్ రెడ్డి...



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.. మూడు నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తన కుడి కాలు కోల్పోయిన పరిగి మండలం సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన యువకుడు కొప్పు మల్లేష్ యాదవ్‌ను టీ ఆర్ ఆర్ ట్రస్ట్ చైర్మన్,టీపీసీసీ మెంబర్ డాక్టర్ టి.రితిక్ రెడ్డి గారు స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా కృత్రిమ కాలు ఏర్పాటు కోసం రూ.30వేల ఆర్థికసాయాన్ని అందజేశారు.
ఆపదలో ఆదుకున్న రితిక్ రెడ్డి గారికి మల్లేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో ఎలాంటి సమస్య వచ్చినా అండగా ఉంటానని రితిక్ రెడ్డి గారు హామీ ఇచ్చారు

# సంగారెడ్డి లో రాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం

సత్యమేవ జయతే- సంగారెడ్డి సంగారెడ్డి లో రాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం మరియు అంతర్జాతీయ యువజన దినోత్సవం (12 ఆగస్టు 2025) సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమం ఎంఎన్ఆర్-హెరా క్యాంపస్ ఆడిటోరియంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంఎన్ఆర్ యూనివర్సిటీ మరియు ఎంఎన్ఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలోని కాలేజీల విద్యార్థులు, అధ్యాపకులు మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. ఎం. క్రిస్టఫర్ అధ్యక్షత వహించారు. ఎంఎన్ఆర్ యూనివర్సిటీ సలహాదారు డా. టి. వి. సత్యనారాయణ , ఉన్నత విద్యాసంస్థల్లో పాటించాల్సిన యూజీసీ నిబంధనలు ఎలా క్రమంగా రూపొందించబడ్డాయో, అలాగే 1997 %ఆ% 2016 రాష్ట్ర చట్టాల గురించి సంక్షిప్త వివరణ ఇచ్చారు.

విశ్వవిద్యాలయం మరియు ఎంఎన్ఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ రాగింగ్ పట్ల 'జీరో టాలరెన్స్' విధానాన్ని అనుసరిస్తుందని డైరెక్టర్ (అకాడెమిక్స్) డా. జె.ఎస్. రవికుమార్ గారు స్పష్టం చేశారు. విద్యార్థుల సంక్షేమ విభాగం డీన్ ప్రొఫెసర్ ఎ. శివశంకర్ గారు రాగింగ్ అంటే ఏమిటి, దానికి సంబంధించిన శిక్షలు ఏమిటి అనే విషయాలను యూజీసీ నిబంధనల ప్రకారం సవివరంగా వివరించారు. రాగింగ్ నివారణ చర్యలు, అలాగే ఈ సమస్యను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన వివిధ కమిటీల వివరాలను




విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో ఉంచిన విషయాన్ని ప్రదర్శించారు.

విద్యార్థులు రాగింగ్ వ్యతిరేక వారోత్సవంలో భాగంగా నిర్వహించే వివిధ సాహిత్య పోటీలలో, అలాగే యూజీసీ నిర్వహించే జాతీయ పోటీలలో పాల్గొనాలని ప్రోత్సహించారు. అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా, యువజన వ్యవహారాల మరియు క్రీడల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం ప్రారంభించిన 'విక్సిత్ భారత్ యువ కనెక్ట్ ప్రోగ్రామ్' (విబివైసిపి) గురించి కూడా డీన్ సవివర వివరణ ఇచ్చారు.

ఈ సందర్భంగా యూజీసీ రూపొందించిన రాగింగ్ వ్యతిరేక వీడియోలు మరియు విక్సిత్ భారత్ వీడియోలు విద్యార్థులు, సిబ్బందికి ప్రదర్శించారు.

సంగారెడ్డి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి, సబ్ ఇన్స్పెక్టర్లు రవీందర్

# వీధుల్లో ఒక్క కుక్క ఉండకూడదు వెంటనే షెల్టర్లకు తరలించండి: సుప్రీంకోర్టు ఆదేశం

సత్యమేవ జయతే -న్యూఢిల్లీ
దేశ రాజధాని దిల్లీలో కుక్క కాటు కేసులు పెరిగిపోతున్న వేళ సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది
వీలైనంత త్వరగా డాగ్ షెల్టర్లు ఏర్పాటు చేసి వాటిని తరలించాలని సూచించింది
ఏదైనా సంస్థ లేదా వ్యక్తులు వీధి శునకాలను తీసుకెళ్లకుండా అడ్డుకుంటే తదుపరి చర్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది
వీధి కుక్కల బెడద చాలా దారుణంగా ఉందన్న సుప్రీంకోర్టు, ప్రజా ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని ఈ ఆదేశాలను జారీ చేస్తున్నట్లు పేర్కొంది
దిల్లీ ప్రభుత్వం సహా స్థానిక యంత్రాంగాలు కలిసి ఈ డాగ్ షెల్టర్లను ఏర్పాటు చేయాలని ధర్మాసనం ఆదేశించింది
ఆ డాగ్ షెల్టర్లలో తగినంత సిబ్బందిని ఉంచి స్టెరిలైజేషన్, ఇమ్యునైజేషన్ ప్రక్రియలను సత్వరమే చేపట్టాలని నిర్దేశించింది
పరిస్థితి చాలా భయంకరంగా ఉందన్న సుప్రీం, తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొంది
అన్ని వీధుల నుంచి శునకాలను వెంటనే తీసుకెళ్లడం ప్రారంభించాలని సూచించింది
అయితే ఈ ప్రక్రియ ఎలా నిర్వహించాలో? అధికారులు నిర్ణయించుకోవచ్చని సూచించింది
వాటిని తిరిగి వీధులు, కాలనీలలో విడుదల చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది
వీధి శునకాలను తీసుకెళ్లకుండా ఎవరైనా అడ్డుకుంటే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసింది
శిశువులు, చిన్నారులు ఎట్టి పరిస్థితుల్లోనూ వీధికుక్కల బారిన పడకూడదని పేర్కొంది



వీధికుక్కల తరలింపు ప్రదేశాలపై జస్టిస్ పార్దివాలా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అభిప్రాయాన్ని కోరారు అందుకోసం ఇప్పటికే ఓ ప్రదేశాన్ని గుర్తించారని తెలిపారు
అయితే, జంతు హక్కుల కార్యకర్తలు స్టే ఆర్డర్ పొందడం వల్ల అది నిలిచిపోయిందని వివరించారు దీంతో ఆగ్రహించిన ధర్మాసనం రేబిస్ తో చనిపోయినవారిని జంతు ప్రేమికులందరూ కలిసి తిరిగి తీసుకురాగలుతారా? అంటూ ప్రశ్నించింది
వీధి కుక్కలను దత్తత తీసుకోవడానికి కూడా ఎవరికీ అనుమతి ఇవ్వొద్దని అన్నారు
కుక్కల కోసం వెంటనే షెల్టర్లను నిర్మించాలని అధికారులను ఆదేశించారు
వీధి కుక్కులను దత్తత తీసుకోవడానికి కూడా అనుమతించబోమని కూడా పేర్కొంది
కుక్క కాటు కేసులను నివేదించడానికి వారంలోపు ఒక హెల్ప్ లైన్ ను ప్రారంభించాలని పౌర అధికారులకు సూచించింది
దేశంలో వీధి కుక్కల బెడదపై మీడియాలో వచ్చిన కథనాలకు సుప్రీంకోర్టు స్పందించి, ఈ అంశాన్ని సుమోటోగా విచారణకు స్వీకరించింది
జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్ మహాదేవన్‌తో కూడిన ధర్మాసనం విచారణను చేట్టింది
లి అయితే ఈ విషయంపై కేంద్రం నుంచి మాత్రమే వాదనలు వింటామని జంతు ప్రేమికులు లేదా మరే ఇతర పార్టీల నుంచి వచ్చిన పిటిషన్లపై విచారించలేమని స్పష్టం చేసింది
ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఈ ఆదేశాలను జారీ చేశామని ధర్మాసనం పేర్కొంది

## మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గారిని హత్య చేసే ప్రయత్నం చేసిన కాంగ్రెస్ గుండాలు





సత్య మేవ జయతే. నారాయణ ఖేడ్‌శంకరంపేట (%ూ%) మండలంలో ఈరోజు సాయంత్రం పలు సీఎంఆర్ చెక్కులను పంపిణీ చేసి స్థానిక మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ ఇంటి వద్దకు చేరుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి గారు మరియు మాజీ ఎంపీపీ పై కర్రలు ఇనుప రాడ్లతో వారి కారు పైకి సుమారు 50 మంది కాంగ్రెస్ గుండాలు ఒకేసారి ఎగబడి మాజీ ఎమ్మెల్యే గారిని మరియు మాజీ ఎంపీపీ గారిని హత్య చేసే ప్రయత్నం చేశారు.
బిడ్డ కాంగ్రెస్ నాయకుల్లారా నారాయణఖేడ్ నియోజకవర్గం మరియు శంకరంపేట మండలంలో టిఆర్ఎస్ పార్టీ పైన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గారి పైన పెరుగుతున్న ఆదరణను సహించలేక వ్యక్తిగత దాడులకు దిగుతున్నారు.
మాకు వ్యక్తిగత దారులకు దిగడం చేతకాక కాదు మా కార్యకర్తలు మేము నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఉండాలని కోరుకొని ఎలాంటి దాడులకు గొడవలకు పాలుపడటం లేదు.
దాని అలుసుగా భావించి మీరు అభివృద్ధి చేయడం చేతగాక మీరు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడం చేతకాక.
మేము ఈ నియోజకవర్గ ప్రజలకు అన్ని విధాల అండగా ఉంటూ మీకంటే ఎక్కువగా వారికి సేవలు చేస్తున్న దాన్ని మరియు మిమ్మల్ని అనుక్షణం ప్రశ్నిస్తూ మీ దుర్మార్గాలను ఎండగడుతున్న దానిని జీర్ణించుకోలేక మాపై వ్యక్తిగత భౌతిక దాడులకు దిగడం సరికాదని హెచ్చరిస్తున్నాము.
మేము గాని మా టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గాని వ్యక్తిగత దాడులకు దిగితే బిడ్డ కాంగ్రెస్ నాయకుల్లారా ఏ ఒక్కరు కూడా మీ ఊర్లలో నీ గల్లీలో తిరగలేరని హెచ్చరిస్తున్నాము తస్మాత్ జాగ్రత్త.
మీకు దమ్ముంటే మీకు శాతనైతే నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపించండి అంతేగాని మాజీ ఎమ్మెల్యే గారి పైన వ్యక్తిగతంగా దాడులకు దిగితే దానికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అని హెచ్చరిస్తున్నాం.
అలాగే ఈరోజు పోలీస్ వారు సమయానికి చేరుకోకపోతే మాజీ ఎమ్మెల్యే గారు మరియు మాజీ ఎంపీపీ గారు ప్రాణాలతో బయటపడి వారు కాదు దీనికి ప్రత్యక్ష సాక్షులు అక్కడున్న పోలీసులు కాబట్టి పోలీసు వారు ఈ చర్యను ప్రత్యక్షంగా చూశారు కాబట్టి చర్యకు పాల్పడిన వారిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

## భారీ వర్షాల దృష్ట్యా జిల్లాలో హై అలర్ట్.

### -రానున్న 72 గంటల పాటు జిల్లాకు భారీ వర్ష సూచన వాతావరణ శాఖ హెచ్చరికలు

-లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలిలి

-అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటికి రాకూడదు.

ఃఅత్యవసర సమయంలో డైల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712656739 నంబర్ ను సంప్రదించండి.

-జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



సత్యమేవ జయతే- సంగారెడ్డిరానున్న 72 గంటల పాటు జిల్లాలో భారీ వర్షాల కురుస్తాయని, వాతావరణ శాఖ సూచించిందని, భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటికి రాకూడదని, ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని జిల్లా ఎస్పీ పరితోష పంకజ్ సూచించారు. ప్రమాద కారణాల దృష్ట్యా %శ్రీ% లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని అన్నారు. జలాశయాలు చెరువులు, కుంటలను చూడడానికి వెళ్లకూడదని, జలాశయాలు నిండు కుండలా మారి ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉంటుందన్నారు. పొంగి పొర్లుతున్న వాగులను దాటడానికి ప్రయత్నించకూడదని అన్నారు. అత్యవసర సమయంలో డైల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712656739 ను సంప్రదించవలసిందిగా సూచించారు.

జిల్లా పోలీసు అధికారులు 24ః7 అనుబాటులో ఉండి అప్రమత్తంగా ఉండాలని, చెరువులు కుంటలకు చూడటానికి ఎవ్వరూ వెళ్ళకుండా ప్రమాద సూచిక బోర్డ్ లను ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. యస్.హెచ్.ఒ. లు ప్రత్యేకంగా తమ తమ ఏరియాలో ఉన్న చెరువులు కుంటలను సందర్శించి, ప్రమాద అంచున ఉన్న ఆనకట్టల సమాచారం అందించాలని అన్నారు.

-భారీ వర్షాల దృష్ట్యా పాటించవలసిన జాగ్రత్తలు

లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలి.

అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదు.

ప్రమాద కారణాల దృష్ట్యా చెరువులు, కుంటలను చూడటానికి వెళ్లారాదు.

రైతులు పొలాలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలి.

విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ చేతులతో తాకకకూడదు.

నీరు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గర నుండి వెళ్లారాదు.

వాగులు వంకలు బ్రిడ్జ్ లపై నుండి పొంగి, పొరలే సమయంలో దాటాడానికి ప్రయత్నించరాదు. పాడైన పాత భవనాల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల ప్రక్కన నివాసం ఉ ండరాదు.

## కూతురిపై అత్యాచారం.. తల్లికి 22 ఏళ్ళ జైలు శిక్ష



సత్యమేవ జయతే -నల్గొండ కూతురు అత్యాచారం కేసులో తల్లికి 22 ఏళ్ల జైలు శిక్ష పడింది. నల్గొండ జిల్లాకు చెందిన యాదమ్మ.. గ్యారాల శివకుమార్‌తో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఈ క్రమంలోనే యాదమ్మ కూతురిపై కన్నేసిన శివకుమార్.. ఆమె సహకారంతో మైనర్ బాలికపై పలుమార్లు అత్యాచారం చేశాడు. దీనిపై 2023లో నల్గొండ పిఎస్ లో కేసు నమోదు అయింది. విచారణ చేపట్టిన కోర్టు మంగళవారం %ూ%2 నిందితురాలు అయిన యాదమ్మకు కోర్టు 22 ఏళ్ల జైలు శిక్ష, రూ.5 వేల జరిమానా విధించింది.

## నేడు కాళేశ్వరం ప్రాజెక్టులో ఎత్తిపోతలు ప్రారంభం..!

- నంది మేడారంలో నంది పంపు హౌస్ , లక్ష్మీపూర్ లో గాయత్రి పంప్ హౌస్ మోటార్ల పంపింగ్

- ఉదయం 8 నుంచి కొనసాగనున్న ఎత్తిపోతలు



సత్యమేవ జయతే-పెద్దపల్లి జిల్లా కాళేశ్వరం ప్రాజెక్టులోని లింక్ -2లో ఎత్తిపోతలు ప్రారంభం కానున్నాయి. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పరిధిలోని నంది మేడారం పంప్‌హౌస్‌లో అధికారులు మోటార్లు ఆన్ చేయడానికి సిద్ధం చేశారు. నేడు కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలోని గాయత్రి పంపు హౌస్ లో ఎత్తిపోతలు ప్రారంభం కానున్నట్లు అధికారులు తెలిపారు. ఎల్లంపల్లిలో నీటి ప్రవాహం పెరిగినందున వారం రోజులపాటు పంపింగ్ కొనసాగించవచ్చని సమాచారం .

# : కన్నకొడుకుతో పాటే ఇష్టమైన బైక్ సమాధి, ఈ బాధ మరే పేరెంట్స్ కు రావద్దు!




సత్యమేవ జయతే -గుజరాత్‌కంటికి రెప్పలా పెంచుకున్న పిల్లలు కళ్ల ముందే చనిపోతే, తట్టుకోవడం ఏ తల్లింద్రడికి సాధ్యం కాదు. వారి బాధను వర్ణించలేం. ఎలా ఓదార్చాలో తెలియని పరిస్థితి.తాజాగా గుజరాత్ లోనూ ఇలాంటి ఘటన జరిగింది. కళ్ల ముందే కన్న కొడకు చనిపోతే, ఆ తల్లిదండ్రులు చేసిన పని చూసి అందరూ కంటతడి పెట్టారు. అయ్యో పాపం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

ఃరోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ఆనంద్ జిల్లాకు చెందిన 18 ఏళ్ల యువకుడు క్రిష్ పర్మార్ ఇటీవలే 12వ తరగతి పరీక్షల్లో పాసయ్యాడు. బ్యాచిలర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (%దీజూ%) ప్రోగ్రామ్‌లో చేరాలనుకున్నాడు. అనుకున్నట్లుగానే తను జాయిన్ కావాలనుకున్న కాలేజీకి వెళ్లాడు. వెళ్లి తన సర్టిఫికేట్స్ చూపించాడు. చేరాలనుకున్న కోర్సు గురించి వివరాలు తెలుసుకున్నాడు. అన్ని ఓకే అనుకున్నాక ఆడ్మిషన్ తీసుకుని జాయిన్ అయ్యాడు. మరికొద్ది రోజుల్లోనే కాలేజీ స్టార్ట్ కానున్నట్లు కళాశాల సిబ్బంది చెప్పారు. హ్యాపీగా తన బైక్ మీద ఇంటికి బయల్దేరాడు. కాలేజీ నుంచి కొద్ది దూరం రాగానే ఊహించని ఘటన జరిగింది. అతడి బైక్ ట్రాక్టర్ ట్రాలీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పర్మాన్ తీవ్రంగా గాయపడ్డాడు. అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. వెంటనే అడిని హాస్పిటల్ కు తరలించారు. సుమారు 12 రోజుల పాటు హాస్పిటల్లో చికిత్స తీసుకున్నాడు. చివరకు చికిత్స పొందుతూనే ప్రాణాలు కోల్పోయాడు.

**ఃకన్నకొడుకుతో పాటే ఇష్టమైన బైక్ సమాధి!**

అల్లారు ముద్దుగా పెంచుకున్న కొడుకు చనిపోవడంతో ఆ తల్లిదండ్రులు శోక సంద్రంలో మునిగిపోయారు. గుండెలవిసేలా రోదించారు. చివరకు తమ కొడుకు మృతదేహాన్ని అంత్యక్రియల కోసం స్మశాన వాటికకు తీసుకొచ్చారు. సాధారణంగా ఎవరైనా చనిపోయిన వారిని సమాధి చేస్తారు. కానీ, క్రిష్ తండ్రి సంజయ్ పర్మాన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. క్రిష్ కు మోటార్ సైకిల్ అంటే ఎంతో ఇష్టం. తన ఫ్యామిలీకి కారు ఉన్నప్పటికీ, అతడు బైక్ మీదే ప్రయాణించే వాడు. ఈ నేపథ్యంలో అతడిని ఇష్టాన్ని కాదనకుండా, క్రిష్ బట్టలు, బూట్లతో పాటు మోటార్ సైకిల్ ను పక్కనే ఉంచి సమాధి చేయాలి అనుకున్నాడు. బైక్ తో క్రిష్ కు ఉన్న ఇష్టాన్ని గౌరవించాలని వాటిని కూడా సమాధి చేయించాడు. ఈ దృశ్యం అక్కడి వారందరినీ ఎంతో ఆవేదనకు గురి చేసింది. సోషల్ మీడియా కూడా ఈ ఘటన పట్ల తమ ఆవేదనను వ్యక్తం చేసింది. క్రిష్ కు ఒక తండ్రిగా ఆయన ఫాదర్ చేయాల్సిన పని చేశాడు అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. మరే తల్లిదండ్రులకు ఇలాంటి పరిస్థితి రాకూడదని కామెంట్స్ పెడుతున్నారు.

# ప్రమాదాలు జరిగితే తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలి

-సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి .ప్రావిణ్య

-ప్రతి క్లస్టర్లో అధునాతన పరికరాలతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలి

-ప్రమాదం జరిగినప్పుడు ప్రమాద తీవ్రతను తగ్గించేందుకు అన్ని చర్యలు వెంటనే చేపట్టాలి

ప్రమాదం జరిగిన సమాచారం వెంటనే అన్ని శాఖల అధికారులకు అందించాలి

అన్ని క్లస్టర్లలో ప్రమాదకరమైన రసాయనాలు, అగ్నిప్రమాదాలు, పేలుడు ప్రమాదాలు , విష వాయువులు ఉత్పత్తి, నిల్వ లేదా వినియోగం చేసే పరిశ్రమలను గుర్తించాలి

హై రిస్క్ కర్మాగారాలలో ప్రమాదం జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పరిశ్రమల యాజమాన్యానికి కార్మికులకు అవగాహన కల్పించాలి

సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పరిశ్రమలలో ప్రమాదం జరిగి స్థలాలు తనిఖీ చేయాలి






సత్యమేవ జయతే- సంగారెడ్డి పరిశ్రమలలో ప్రమాదాలు జరిగితే తక్షణమే సహాయక చర్యలు ప్రారంభించేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లాలోని హైరిస్క్ కార్మాగారాలలో భద్రతా ప్రమాణాలు, భవిష్యత్తులో చేపట్టాల్సిన చర్యలపై పరిశ్రమలు , కార్మిక శాఖ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, వైద్య ఆరోగ్యశాఖ, అగ్నిమాపక శాఖ, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులతో జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో ఐల తో పాటు మిగిలిన క్లస్టర్లలో ఇక్కడ ప్రమాదం జరిగిన ఆయ వివిధ శాఖల అధికారులు సమన్వయంతో తక్షణమే స్పందించేలా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఇటీవల జరిగిన సిగాచి పరిశ్రమ విషాదం తర్వాత పరిశ్రమల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తులో సిగాచి లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అన్ని క్లస్టర్లలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ప్రత్యేక బృందాలను 24 గంటల పాటు అందుబాటులో ఉ ంచాలన్నారు ప్రమాదం జరిగిందన్న సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద తీవ్రతను తగ్గించడంతోపాటు అవసరమైన సహాయక చర్యలు వెంటనే చేపట్టేలా వివిధ శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లాలోని హై రిస్క్ కర్మాకారాలు సందర్శించి అంచనా వేసే కమిటీ సభ్యులు ఆయా పరిశ్రమలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన భద్రతా చర్యలు పరిశ్రమ యాజమాన్యం చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు.

పరిశ్రమలు సందర్శించిన సమయంలో పరిశ్రమల యాజమాన్యం నుండి కార్మికుల పూర్తి వివరాలు సేకరించి ప్రమాదకర పరిస్థితులపై ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు పరిశ్రమలు ఉన్నాయా అవి పని చేస్తున్నాయా లేదా సరిచూసుకోవాలన్నారు అత్యవసర పరిస్థితులలో చేపట్టాల్సిన ప్రతిస్పందన చర్యలపై కార్మికులకు పరిశ్రమల యాజమాన్యానికి అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు ప్రమాద నివారణలో భాగంగా సెల్ఫ్ కంప్లైయెన్స్ చెక్లిస్ట్ ను ప్రతి హైరిస్ గా పరిశ్రమలు తప్పనిసరిగా సిద్ధం చేసి చట్టబద్ధ పత్రంగా పరిగణించాలని కలెక్టర్ సూచించారు. ఇందులో ప్లాంట్ లేఅవుట్లు అగ్నిమాపక డ్రాయర్లు నిల్వలో ఉన్న లేదా వినియోగించే రసాయనాల పూర్తి జాబితా ప్రదర్శించాలని కలెక్టర్ అధికారులకు పరిశ్రమల యజమాన్యాలకు వివిధ శాఖల అధికారులకు సూచించారు. ప్రమాదాలు జరిగిన సమయంలో సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టేందుకు జిల్లాలోని పరిశ్రమలను ప్రత్యేకంగా క్లస్టర్లుగా విభజించి విపత్తు సంసిద్ధత మరియు రక్షణ ప్రణాళికలు సిద్ధం చేయించినట్లు కలెక్టర్ తెలిపారు .

**భద్రత ప్రమాణాల లో రాజీలేదు:**

జిల్లాలోని పరిశ్రమలు అన్ని రకాల భద్రతా ప్రమాణాలు అమలు చేసే విధంగా ఆయా శాఖల అధికారులు రాజీ పడకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు భద్రతా తనిఖీ ఒక వేధింపు చర్యకాకుండా కార్మికుల భవిష్యత్తు పరిశ్రమ భవిష్యత్తును దృష్టిలో ఉ ంచుకొని చేపట్టాల్సిన కార్యక్రమంలో చూడాలని అధికారులకు సూచించారు యజమాన్యాలు అనవసరంగా వేధించద్దని కలెక్టర్ సూచించారు చిన్నచిన్న పెట్టుబడులతో అంతర్నిర్మిత భద్రతా వ్యవస్థలను అభివృద్ధి చేస్తే ప్రామాణాస్తం తగ్గించవచ్చని ఆమె అన్నారు. అన్ని పరిశ్రమలలో పేలుడు ఉపశమన పానెల్ లు భద్రత ఉపశమన వాల్వులు రియాక్టర్లకు పగిలిపోయే డిస్క్ వంటి లోపాలను వెంటనే సరి చేయాలని యజమాన్యాలను ఆదేశించారు .

**రెండు నెలల్లో తనిఖీ ప్రక్రియ పూర్తి:**

జిల్లా స్థాయి కమిటీలు వెంటనే షెడ్యూలు ప్రకారం తనిఖీలు ప్రారంభించి రెండు నెలలు మొత్తం ప్రక్రియ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. తనిఖీల్లో గుర్తించిన లోపాలను వెంటనే పరిష్కరించేలా పరిశ్రమల యాజమాన్యంతో సమన్వయం కొనసాగుతుందన్నారు. ఈ సెన్సిటైజేషన్ డ్రైవ్ కేవలం తనిఖీ మాత్రమే కాకుండా పరిశ్రమలో భద్రత సంస్కృతిని పెంపొందించడం లక్ష్యంగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు.


**అన్ని పరిశ్రమలు సీసీటీవీలో తప్పనిసరి: ఎస్పీ పరతోష్ పంకజ్.**

జిల్లాలోని అన్ని పరిశ్రమలలో సీసీటీవీలో నిఘా ఏర్పాటు చేయాలని ఎస్పీ పరతోష్ పంకజ్ పరిశ్రమల యాజమాన్యాలకు సూచించారు పరిశ్రమల భద్రతలో సిసి టీవీ నిగా కీలకమైన ప్రతి ముఖ్యమైన ప్రదేశంలో కేవలం సక్రమంగా పనిచేయాలన్నారు చట్టపరమైన ప్రమాణాలకు అనుగుణంగా ఫుటేజ్ లో నిల్వ చేయడం ద్వారా ప్రమాదా నివారణ దర్యాప్తులో ఇది సహాయపడుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీల డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ కె. గౌరీ శంకర్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, తెలంగాణ ఫ్యాక్టరీల డైరెక్టర్ (ఎఫ్ ఎసి) , వై. మోహన్ బాబు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి తుల్జా నాయక్ ,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## నారింజ ప్రాజెక్టు ను పరిశీలించిన ఎమ్మెల్యే మాణిక్ రావు



సత్య మేవ జయతే జహీరాబాద్ ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు కారణంగా నిండు కుండల మారిన నారింజ ప్రాజెక్టు ను పరిశీలించిన శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు సందర్శించి , నీటి ప్రవాహాన్ని , కెపాసిటీ నీటి విడుదల మరియు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తీసుకుంటన చర్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ,అలాగే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎమ్మెల్యే తో పాటు మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్,మొహియుద్దీన్, మాజి కౌన్సిలర్ అబ్దుల్లా,యువ నాయకులు ముర్తుజా,దీపక్ తదితరులు ఉన్నారు..

సత్యమేవ జయతే



# భారీ వర్షాల కారణంగా అదిలాబాద్ జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి.

**ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి 24 %ఇ% 7 సర్వీస్ ఇవ్వాలి**

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**పశువులకు ప్రత్యేక దృష్టి సారించి, తగు ఏర్పాట్లు చేయాలి**

**-తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**




సత్యమేవ జయతే- అదిలాబాద్ రానున్న నాలుగు రోజులపాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురియనున్న సందర్భంగా భారీ వర్షాల పరిస్థితి పై మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి , సంబధిత మంత్రులు, ఉన్నతాధికారులు, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి పాల్గొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో హాజరైన మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఉన్నతాధికారులు.రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి ముఖ్యమంత్రి కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు.భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం అత్యంత అప్రమత్తంగా ఉండాలని,

సిబ్బందికి సెలవులు రద్దు చేయాలని, అత్యవసరమైతేనే తప్పా సెలవులు ఇవ్వాలని, 24%శ%7 సిబ్బంది అత్యవసర సేవలకు అందుబాటులో ఉండాలన్నారు.

మనుషులు, పశువులను కాపాడుకోవాలని, టాప్ నుండి బాటమ్ వరకు పోలీస్ సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు



అత్యవసరం అయితే హెలికాప్టర్ సేవలను వినియోగించుకోవాలని నిరంతర పర్యవేక్షణ జరగాలన్నారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి ముంపు గ్రామాల ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు.ఓవర్ ఫ్లో బ్రిడ్జీ ల పై ప్రత్యేక దృష్టి సారించాలి, పోలీస్ సిబ్బందిని నియమించాలని, భారికెడ్స్ ఏర్పాటు చేయాలన్నారు.విద్యుత్ శాఖ అధికారులు ఎక్కడికక్కడ అప్రమత్తంగా ఉండి మొబైల్ ట్రాన్స్ఫార్మర్ లు, జనరేటర్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.డ్రైనేజ్ వ్యవస్థను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అత్యధిక వర్షాలు పడే ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలని, వర్షాలు, వరదల పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఎఫ్ఎం రేడియోలలో అలర్ట్ చేయాలి క్లౌడ్ బరస్ట్ సమయాల్లో పరిస్థితులను ఎదుర్కొనేలా సన్నద్ధం కావాలి పరిస్థితులనుబట్టి స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ప్రకటించాలి సాధ్యమైనంత వరకు రోడ్లపై ట్రాఫిక్ తక్కువగా ఉండేలా చూడాలని రాబోయే 72 గంటలు అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండి సమన్వయంతో పనిచేయాలని అన్నారు.అత్యవసర పరిస్థితుల్లో కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ 18004251939 కు కాల్ చేయాలనీ జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు

# ఆదివాసీల హక్కులను అరిస్తే చట్టరీత్యా నేరం






**ఆదివాసీ విద్యార్థిని విద్యార్థులు లక్ష్యసాధన తో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి**

**ఎం. హేమలత**

**జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్**



సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్ తెలంగాణ రాష్ట్ర, మెదక్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు అంతర్జాతీయ ఆదివాసీల దినోత్సవం పురస్కరించుకొని ఆదివాసీల పరిరక్షణ చట్టాలను విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించుటకు మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో నర్సాపూర్ గిరిజన గురుకుల కళాశాల లో న్యాయ అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది,

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ విచ్చేసి మాట్లాడుతూ అంతర్జాతీయ ఆదివాసీల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులు గిరిజన చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలన్నారు, ఆదివాసీల హక్కులను అరిస్తే చట్టరీత్యా కఠినంగా శిక్షించబడతారు, ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాన్ని జీవనశైలిని పరిరక్షించుకుంటూ నేటి సమాజంలో అన్ని రంగాలలో ముందడుగులో ఉండడం కోసం భారత రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులను సంపూర్ణంగా పొందుతూ ఆదివాసీల పురోగతికి కంకణబద్ధులు కావాలన్నారు, విద్యార్థిని విద్యార్థులు ఉన్నత చదువులు చదువుతూ మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని అన్ని రంగాల్లో రాణించాలన్నారు, మనిషి సాధించలేనిది ఏమీ లేదని అంకితభావంతో పట్టుదలతో శ్రమిస్తే అనేక విజయాలు సాధించి, సమాజంలో గొప్ప స్ఫూర్తిని ఇవ్వగలం అన్నారు, గ్రామీణ ప్రాంతాల్లో ఆదివాసీల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, వారి జీవన స్థితిగతులకు అవరోధం కల్పించిన, ఎస్సీ ఎస్టీ చట్టం ప్రకారం కఠినంగా శిక్షించబడతారు అన్నారు, గ్రామీణ ప్రాంత నిరుపేద పేద వర్గానికి చెందిన ప్రజలు చట్టపరమైన న్యాయ సహాయం అవసరం ఉన్నచో మండల్ లీగల్ సర్వీస్ కమిటీ, నర్సాపూర్ ను ఆశ్రయించవచ్చు అన్నారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బాలాజీ, న్యాయవాదులు రాజు నాయక్, సాయికుమార్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు, లీగల్ సర్వీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# సైబర్ నేరాలపై జిల్లా ప్రజలలో అవగాహన కలిపించాలి..






**సైబర్ నేరాల కట్టడిలో సైబర్ వారియర్స్ బాధ్యత కీలకం..**

**ఝసైబర్ వారియర్స్ టి-షర్ట్స్ అందజేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**

సత్యమేవ జయతే- సంగారెడ్డి మంగళ వారం నాడు సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో సైబర్ వారియర్స్ తో నిర్వహించిన, సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సైబర్ వారియర్స్ కు టి-షర్ట్ లను అందజేశారు. అనంతరం వివిధ పోలీస్ స్టేషన్ ల నుండి వచ్చిన సైబర్ వారియర్స్ తో మాట్లాడుతూ.. సైబర్ నేరాల కట్టడికి అవగాహన ఒక్కటే మార్గమని, సైబర్ నేరాలను అరికట్టడానికి ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. సైబర్ నేరాలకు సంభందించి, సైబర్ వారియర్స్ కు వచ్చిన ఫోన్ కాల్స్ కు త్వరితగతిన స్పందించి, బాధితులకు కచ్చితత్వంతో కూడిన సమాచారం అందించాలని అన్నారు. సైబర్ వర్టికల్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, జిల్లాను ముందు వారుసలో ఉంచడానికి కృషి చేయాలని సైబర్ వారియర్స్ కు సుచించారు. పోలీసు స్టేషన్ల వారీగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి రివార్డ్ లను అందించడం జరుగుతుందని ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. ఈ సమీక్షలో డి4సి డిఎస్పీ వేణుగోపాల్ రెడ్డి, డి4సి ఇన్స్పెక్టర్ రవి కుమార్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్. సైబర్ సెల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కలెక్టర్ ఆకస్మిక తనిఖీ లో విధులకు గైర్హాజరైన వైద్యులకు షోకాజ్ నోటీసులు.

**ఎసదాశివపేట సామాజిక ఆసుపత్రికి చెందిన ఏడుగురు వైద్యులకు నోటీసులు.**






సత్యమేవ జయతే -సంగారెడ్డి మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ఆకస్మిక తనిఖీ చేసిన సమయంలో ఎలాంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైన ఆసుపత్రికి చెందిన ఏడుగురు వైద్యులకు కలెక్టర్ ఆదేశాల మేరకు డి సి హెచ్ ఎస్ సంగారెడ్డి షోకాస్ నోటీసులు జారీ చేశారు. షోకాజ్ నోటీసులు అందుకున్న వారిలో డాక్టర్ విజయ శంకర్ డిప్యూటీ సివిల్ సర్జన్, డాక్టర్ పి వి ఎస్ ఎన్ ఎన్ సత్యనారాయణ ( డి ఏ ఎస్), డాక్టర్ దివాకర్ (సి ఏఎస్), డాక్టర్ ఎస్ యాదగిరి (సి ఎస్ ఎస్), డాక్టర్ జి మల్లికార్జున్ (సి ఎస్ ఎస్), డాక్టర్ కె. ఉమామహేశ్వరి (సి ఎస్ ఎస్), డాక్టర్ రత్న సాయి (సిఏఎస్) లకు కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా,డి సి హెచ్ ఎస్ సంగారెడ్డి షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

# వెలుగని వీది దీపాలు- అంధకారంలో కొత్త కాలనీ

**-పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి**



సత్యమేవ జయతే-పరిగి పరిగి మండలం రాపోలు గ్రామంలోని కొత్త కాలనీలో నాలుగు, ఐదు రోజులుగా వెలుగని వీది దీపాలుబయటకు రావాలంటే భయాందోళనకు గురవుతున్న కాలనీ వాసులు అసలే వర్షాకాలం... వర్షం కురిసి ఎక్కడ నీరు నిలిచిందో కూడా అర్థం కాని పరిస్తితి పంచాయతీ కార్యదర్శికి సమాచారం ఇచ్చినా స్పందించని వైనం...


కొత్త కాలనీలో ఓ వైపు మిషన్ భగీరథ నీరు రాక త్రాగు నీటి సమస్యతో సతమతమవుతుంటే...

మరోవైపు వీధీ దీపాలు వెలుగక మరో సమస్య...

కార్యదర్శి గారు... జర మా సమస్యలు పరిష్కరించాలని కోరుతున్న కాలనీ ప్రజలు...

# బిక్షాటన చేసిన పంచాయతీ కార్మికులు





సత్యమేవ జయతే/హత్నూర: సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులు బిక్షాటన చేశారు. దౌల్తాబాద్ లో షాప్ టు షాప్ తిరిగి

గ్రామపంచాయతీ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు గత మూడు నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వక నాన్న ఇబ్బందులకు గురవుతున్నామని అందుకు నిరసనగా బిక్షటన చేయడం జరిగింది అన్నారు. పంచాయితీ కార్మికుల వేతనాల పెంపు, ఉద్యోగ బాధ్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులకు వేతనాలు అందకపోవడంతో కుటుంబాలు పూట గడిచే పరిస్థితి లేదని మూడు నెలలుగా జీతాలు సరిగ్గా రాకపోవడంతో అప్పులు చేసి పుటగడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే పంచాయతీ కార్మికుల వేతనాలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్మికులు, జెఏసి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే



# రానున్న మూడు రోజులు తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిక

**రానున్న మూడు రోజులు తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిక సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి.**

**ఎతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి**





సత్యమేవ జయతే– తెలంగాణరానున్న మూడు రోజులు తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిక సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి.
సూచనల నేపథ్యంలో అధికార యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.
హైదరాబాద్‌తో పాటు భారీ వర్షాలు, వరద ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ఆస్తి, ప్రాణ నష్టం జరక్కుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులు, జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు.

రానున్న 72 గంటల్లో పలు జిల్లాలతో పాటు హైదరాబాద్‌లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ముఖ్యమంత్రి గారు ఉన్నతాధికారులు, జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి అప్రమత్తం చేశారు. రానున్న పరిస్థితులను ఎదుర్కొనడానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

రాబోయే మూడు రోజులు కీలకంగా మారినందున అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులను రద్దు చేయాలి. 24 గంటలు అందుబాటులో ఉండాలి. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరకుండా, పశు సంపదకు నష్టం జరక్కుండా చర్యలు తీసుకోవాలి.

24 గంటల్లో 2 సెం.మీ వర్షాన్ని తట్టుకునే విధంగా పట్టణాలు నిర్మితమై ఉన్నాయి. అలాంటిది క్లౌడ్ బరస్ట్ సమయాల్లో అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అందరూ సన్నద్ధంగా ఉండాలి. గతంలో 2 గంటల్లో 42 సెం.మీ వర్షం పడటంతో నష్టం జరిగింది.

విపత్తు నివారణ నిధులను వినియోగించుకోవాలి. నిధులకు కొరత లేదు. గ్రేటర్ హైదరాబాద్, గ్రామీణ ప్రాంతాల కోసం టోల్ ఫ్రీ హెల్ప్ లైన్స్ ఏర్పాటు చేయాలి. సమాచారం ఎప్పటికప్పుడు కమాండ్ కంట్రోల్ రూంకు చేరుకునేలా ఏర్పాట్లు చేయాలి.

హైదరాబాద్‌తో పాటు వరద ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలి. నగరంలోని మూడు కమిషనరేట్ల పరిధిలో ట్రాఫిక్ నియంత్రణకు విల్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలి.
పాఠశాలలు, కాలేజీలు నడపాలా, సెలవు ప్రకటించాలా అన్నది స్థానిక పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలి.
హైదరాబాద్, రంగారెడ్డి లాంటి ప్రాంతాల్లో ఐటీ సంస్థలు వర్క్ ఫ్రమ్ హోం నిర్వహించుకునేలా ఆయా సంస్థలతో ఐటీ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ గారు సమన్వయం చేయాలి.

వీలైనంత వరకు ప్రజలను రోడ్లపైకి రాకుండా అప్రమత్తం చేయాలి. హైడ్రా తరపున ఎఫ్ఎం రేడియోల ద్వారా, టీవీల ద్వారా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి. ప్రజలను ఆందోళనకు గురిచేసే సమాచారం ఇచ్చే సంస్థలకు వెనువెంటనే వాస్తవాలను వెల్లడించాలి.

నగరంలో శిథిలావస్థలో ఉన్న భవనాలున్నాయి. జోనల్ కమిషనర్లను అప్రమత్తమై అలాంటి చోట ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి.

భారీ వర్షాలతో ఆకస్మిక వరదలు సంభవించినప్పుడు ఎయిర్ లిఫ్టింగ్ చేసేందుకు అవసరమైన హెలికాప్టర్స్ ఉండేలా చూసుకోవాలి. %చీణ=ఖీ% సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలి.

హైడ్రా 24 గంటలపాటు అప్రమత్తంగా ఉండాలి. డిజాస్టర్ మేనేజ్‌మెంట్ విభాగంలో 2 వేల మందికి శిక్షణ ఇచ్చాం. సహాయక చర్యల కోసం ఎక్కడ అవసరమైతే వారిని అక్కడికి తరలించాలి.

విద్యుత్ అంతరాయం ఏర్పడితే తక్షణం పునరుద్ధరణ పనులు చేపట్టాలి. మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్స్, అవసరమైతే జనరేటర్స్‌ను సమకూర్చాలి. విద్యుత్‌కు సంబంధించి అత్యవసర సమయాల్లో ఉపయోగించుకునేందుకు వీలుగా మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్స్ అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి.
ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా, అలాగే పట్టణాల్లో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అత్యవసర సమయాల్లో అవసరమైన మెడిసిన్స్, సౌకర్యాలను అన్నింటినీ సిద్ధం చేసుకోవాలి.

ఏ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిందో ఆ ప్రాంతాల్లో సమన్వయం కోసం కలెక్టర్లు అదనంగా అధికారులను నియమించుకోవాలి.

గ్రేటర్ హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్ల పరిధిలో మూసీ పరివాహక ప్రాంతంతో పాటు ప్రమాద స్థాయికి నీరు చేరుకునే ప్రాంతాలకు ప్రజలను వెళ్లనీయకుండా పోలీసులు నియంత్రించాలి.

ప్రాజెక్టులు, చెరువులు, కుంటల్లోకి ఇన్‌ఫ్లో, ఔట్ ఫ్లోపై నీటి పారుదల శాఖ అధికారులు పూర్తి అవగాహనతో ఉండాలి. లోతట్టు ప్రాంతాల ప్రజలకు నీటి విడుదలపై పూర్తి సమాచారం ఇవ్వాలి. చెరువులు, కుంటలు కట్టలు తెగే ప్రమాదం ఉన్నందున ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

మా శాఖకు సంబంధం లేదని ఏ విభాగం చెప్పడానికి వీలులేదు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి.

ప్రస్తుత పరిస్థితులను ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవడానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారు ప్రత్యేకంగా ఒక గ్రూప్ ను క్రియేట్ చేసుకుని సమన్వయం చేసుకోవాలి. అవసరమైతే కొందరు సీనియర్ ఆఫీసర్లను డిప్యూట్ చేసుకోవాలి.

వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు, తుమ్మల నాగేశ్వర రావు గారు, పొన్నం ప్రభాకర్ గారు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు గారు, డీజీపీ జితేందర్ గారితో పాటు ఆయా శాఖల ఉన్నతాధికారులు, జిల్లాల నుంచి కలెక్టర్లు పాల్గొన్నారు.

## భారీ వర్షాల దృష్ట్యా జిల్లాలో హై అలర్ట్.

**రానున్న 72 గంటల పాటు జిల్లాకు భారీ వర్ష సూచన వాతావరణ శాఖ హెచ్చరికలు**

**లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలి.**

**అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటికి రాకూడదు.**

**అత్యవసర సమయంలో డైల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712656739, కొండాపూర్ పిఎస్ 8712661834 నంబర్ ను సంప్రదించండి.**

**కొండాపూర్ సిఐ ఎన్. సుమన్ కుమార్.**

**ఎస్సై కే.సోమేశ్వరి**





సత్యమేవ జయతే– కొండాపూర్‌రానున్న 72 గంటల పాటు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని, వాతావరణ శాఖ సూచించిందని, భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటికి రాకూడదని, ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని కొండాపూర్ ఎస్సై కే.సోమేశ్వరి ప్రమాద కారణాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని అన్నారు. జలాశయాలు చెరువులు, కుంటలను చూడడానికి వెళ్లకూడదని, జలాశయాలు నిండు కుండలా మారి ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉంటుందన్నారు. పొంగి పొర్లుతున్న వాగులను దాటడానికి ప్రయత్నించకూడదని అన్నారు. అత్యవసర సమయంలో డైల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712656739 , కొండాపూర్ పి ఎస్ 8712656748 ను సంప్రదించవలసిందిగా సూచించారు.

భారీ వర్షాల దృష్ట్యా పాటించవలసిన జాగ్రత్తలు
లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలి.
అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదు.
ప్రమాద కారణాల దృష్ట్యా చెరువులు, కుంటలను చూడటానికి వెళ్లారాదు.
రైతులు పొలాలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలి.
విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ చేతులతో తాకకకూడదు.
నీరు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గర నుండి వెళ్లారాదు.
వాగులు వంకలు బ్రిడ్జ్ లపై నుండి పొంగి, పొరలే సమయంలో దాటాడానికి ప్రయత్నించరాదు.
పాడైన పాత భవనాల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల ప్రక్కన నివాసం ఉండరాదు.

## జహీరాబాద్ డిపోకు రాఖీ పండుగ సందర్భంగా అధిక ఆదాయం




సత్య మేవ జయతే జహీరాబాద్‌జహీరాబాద్ డిపోకు రాఖీ పండుగ సందర్భంగా అధిక ఆదాయం సమకూరిందని డిపో మేనేజర్ టి స్వామి ఒక ప్రకటన లో తెలిపారుహౌరాఖీ పండుగ సందర్భంగా రోజుకు 12 ప్రత్యేక స్పెషల్ బస్సులు తిప్పడం జరిగిందనిహౌప్రయాణికుల రద్దీకి అనుగుణంగా స్పెషల్ బస్సులు ఏర్పాటు చేయడం జరిగింది గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఐదు లక్షల 49 వేల రూపాయలు అధికంగా డిపోకు సమకూరిందని తెలిపారు. గతహౌసంవత్సరం రాఖి పండుగ సందర్భంగాహౌ173846హౌ మంది ప్రయాణికులు తిరిగితే ఈ సంవత్సరం 176416 మంది ప్రయాణికులు బస్సులో ప్రయాణం చేశారని గత సంవత్సరం కంటే 2570 మంది అధికంగా ప్రయాణించారని తెలిపారు. రాఖి స్పెషల్ ఆపరేషన్ సందర్భంగా రాఖీ పండుగ నాడు ఉద్యోగస్తులకు భోజన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రాఖీ పండుగ ఆపరేషన్ లో ఉద్యోగస్తులు ఎంతో కృషి చేసి విజయవంతంగా పూర్తి చేసినందుకు వారికి పై అధికారులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ప్రధానం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి



సత్యమేవ జయతే– మనూర్‌మనూర్ మండలం రానాపూర్ గ్రామానికి చెందిన విట్టల్ రెడ్డి గారి కూతురి ప్రధాన కార్యక్రమనికి హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్ రాంరెడ్డి, గోపాల్ రెడ్డి, గోపాల్,మోహన్ రావు, శ్రీకాంత్,జైపాల్, ప్రశాంత్ సాగర్ తదితరులు ఉన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి



సత్యమేవ జయతే –మనూర్‌మనూర్ మండలం రానాపూర్ గ్రామానికి చెందిన వడ్ల బ్రహ్మయ్య గారు ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి గారులి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్,రాంరెడ్డి, గోపాల్ రెడ్డి, గోపాల్,మోహన్ రావు, శ్రీకాంత్,జైపాల్, ప్రశాంత్ సాగర్ తదితరులు ఉన్నారు.సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే కంగ్టి మండలం బోర్గి గ్రామానికి చెందిన సజన్ లాల్ గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 42,000 రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ సర్పంచ్ రాజు, మహాదాస్, దేవరాయ్, అమీర్ దాస్ తదితరులు ఉన్నారు.

## ఎప్పటికప్పుడు ప్రజల్లో అందుబాటులో ఉంటున్న మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి

**-మళ్లీ ఎమ్మెల్యే ఎలక్షన్స్ వస్తే మా ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అంటున్న నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలు**





సత్యమేవ జయతే–నారాయణఖేడ్‌సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి కంగ్టి మండలం బోర్గి గ్రామానికి చెందిన సజన్ లాల్ గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 42,000 రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ సర్పంచ్ రాజు, మహాదాస్, దేవరాయ్, అమీర్ దాస్ తదితరులు ఉన్నారు.

## సమసమాజం కోసం జీవితని అంకితం చేసిన ఎర్ర జెండా ముద్దు బిడ్డ కామ్రేడ్ సీతారాం ఏచూరి వితం ఎంతో ఆదర్శం...




(సత్య మేవ జయతే జహీరాబాద్) పట్టణంలోని శ్రామిక్ భవాన్ లో కామ్రేడ్ సీతారాం ఏచూరి జయంతిని ఏర్పాటు చేయడం జరిగింది.సభ సందర్భంగా సీతారాం ఏచూరి చిత్ర పటానికి పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి. రాంచందర్ పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతుభారత రాజకీయాలలో గొప్ప పాత్ర నిర్వహించినటు వంటి ఏచూరి గారు మరణించడం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు కే కాకుండా ఈ దేశ ప్రజానీకానికి ఎంతో తీరని లోటు అని అన్నారు. ఏచూరి గారు పార్లమెంటులో బయట అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటం చేశారని, పార్టీ ఎదుగుదలకు ఎంతో కృషి చేశారాని, ఉద్యమాలు నిర్వహించడంలో దిట్ట అని అన్నారు. తను నమ్మిన సిదాంతం కోసం చివరి వరకు నిల్చిన త్యాగశిలి అన్నారు. మన తరం వారు సీతారాం గారిని నేరుగా చూసి నేర్చికోవాల్సింది చాలా ఉందని ఏచూరి గారు ఎప్పటికి అందరికి ఆదర్యం అన్నారు. ఏచూరి ఆశయాలును జహీరాబాద్ ప్రాంతంలో ముందుకు తీసుకుపోతమాన్ని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ ఏరియా కమిటీ సభ్యులు మహిపాల్,నర్సయ్య, చంద్రన్న, కౌడి. నర్సిములు, సంగన్న,పాస్తాం. తుల్జరం, బి. నర్సిములు, సలిమోద్దీన్, సుకుమార్,తో పాటు పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే


# సాయిబాబా యోగశక్తి మహిమ



భక్తులను సంరక్షించ డంలో శ్రీ సాయిది ఒక విభిన్న మైన పద్ధతి. భక్తులు తన వద్ద కు రోగాలతో బాధపడుతూ వచ్చి తగ్గించమని ప్రార్ధించి నప్పుడు విభిన్నమైన పద్ధతు లలో సాయి వారికి చికిత్స చేసేవారు. కొంతమందికి ఊ దీ, తీర్థ ప్రసాదాలను ఇవ్వ డం, మరికొంత మందికి తలపై చేయి పెట్టి లేదా రోగగ్ర స్తమైన శరీరపు భాగాన్ని తాక డం ద్వారా ఇంకొంతమందికి కలలో కనిపించి తీసుకోవల్సి న మందు తెలుపడం, కొందరి కి అపథ్యమైన ఆహారం స్వీకరించమనడం, ఇలా వివిధ రకాలుగా చికిత్స చే సి ఎన్నో ప్రాణాంతకమైన వ్యాధుల నుండి తమ భక్తులను శ్రీ సాయి రక్షించా రు. ప్రమాదకరమైన క్షయ రోగంతో బాధపడుతున్న భక్త భీమాజీ కి సాయి కలలో అతను బాధలు పడే టట్లు చేసి అతని రోగాన్ని తగ్గించారు. కలలో నరక యాతన అనుభవించిన తర్వాత జాగృత్ వ్యవస్థ లోనికి వచ్చాక అతని క్షయ రోగం మాయమైపో యింది. మరొక సందర్భంలో శిరిడీలో నివశిస్తుండ గా కాకా దీక్షిత్‌కు తీవ్రంగా జ్వరం వచ్చింది. లేవ లేకున్నాననీ, తనకు మందు ఇప్పించమని అతను శ్యామా ద్వారా శ్రీ సాయికి కబురు చేసాడు. సాయి కోపంతో "ప్రతీవారు కోరికలతో నా దగ్గరకు వచ్చే వారే! నేనేమీ వైద్యుడను కాను. అతనిని ఇంటికి వెళ్ళి పోమని చెప్పు" అని అన్నారు. "సాయీ కాకా మిమ్మ ల్నే నమ్ముకున్నాడు. ఇంత తీవ్రమైన జ్వరంతో అత నింటికి ఎలా వెళ్ళగలడు? దయచేసి అతని బాధను తగ్గించండి!" అని శ్యామా సాయిని వేడుకున్నాడు. అయినా సాయి మనసు మారలేదు. బొంబాయికి తిరిగెళ్లడానికి తనవద్ద శెలవు తీసుకోడానికి వచ్చిన దీక్షిత్‌తో సాయి "తక్షణమే ఇంటికి పో! ఎలా వచ్చిన జ్వరం అలానే పోతుంది. సీమ బాదం పప్పు, పిస్తా కలిపిన పాయసం శుభ్రంగా తిని తిరుగు. పడుకోకు" అని అన్నారు. శ్యామాను తోడు గా దీక్షిత్‌తో పంపించారు సాయి. బొంబాయి చేరేసరికి దీక్షిత్ వళ్ళు తీవ్రమైన జ్వరం తో కాలిపోతోంది. కుటుంబ సభ్యులందరూ ఆందోళన పడ్డారు. డాక్టర్లు మందులు ఇవ్వజూసారు కాని వాటిని దీక్షి త్ సున్నితంగా తిరస్కరించా డు. ఈ భౌతిక ప్రపంచంలోని డాక్టర్ల కంటే ఈ సృష్టి, స్థితి లయకారుడైన సాయిపైనే దీక్షి త్‌కు గురి. ఏ మందులు వేసు కోకుండా, సాయి చెప్పిన అప థ్యమైన ఆహారం తింటూ దీక్షి త్ హాయిగా వున్నాడు. జ్వరం దానంతట అదేపో యింది. శారీ రక రోగమే కాక అజ్ఞానమమే మానసిక రోగం కూడా తొలగాలి అందుకే బాధలను ఓర్చు కోవాలని (సబూరి) ఈ లీల ద్వారా మనకు తెలియ జేసారు. ఎటువంటి వ్యాధులు సంభవించినా సాయి సన్నిధిని శరణు వేడితే ఆ సద్గురువు అనుగ్రచహం వలన వాటంతట అవే మటుమాయమౌతాయి. మరొక సందర్భంలో సాయి భక్తుడైన రఘువీర పురందరే శిరిడీ యాత్రకు బయలుదేరినప్పుడు అ తని కుమారుడికి తీవ్రంగా జ్వరం వచ్చింది. అందు కనే అతని భార్య ప్రయాణం మానుకుంది. పురంద రే తల్లి ఆమెకు తోడుగా వుండిపోతానని అంది కాని ఆ అవసరం లేదని పురందరే ఆవిడను తనతో శిరిడీకి తీసుకువెళ్లాడు. అదే రోజు రాత్రి పురందరే భార్యకు శ్రీ సాయి కలలో కనిపించి, ఆమె కుమారుడి నుదిట ఊదీ పెట్టి ఆశీర్వదించి అంతర్ధానమయ్యారు. కల చెదిరి చూసేసరికి ఎవ్వరూ కనిపించలేదు. ఆ క్షణం నుండే ఆ బిడ్డకు జ్వరం తగ్గిపోయింది. ఏ మందుల అవసరం లేకుండానే క్షణాలలో తన బిడ్డ అనారోగ్యా న్ని తగ్గించిన శ్రీ సాయిబాబా భక్తవత్సలతకు, అపూ ర్వమైన యోగశక్తికి ఆ తల్లి మనస్సులోనే శత కోటి వందనాలు అర్పించింది.

# వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయం



వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి క్షేత్రం దక్షిణకాశీగా ప్రసిద్ధి చెందింది. దీన్ని మొదట్లో లేములవాడ, లేంబాల వాటిక అనే పేర్లతోనూ పిలిచేవారని ఇక్కడున్న శాసనాల ద్వారా తెలుస్తోంది. రాజన్న అని నోరారా పిలుచుకునే ఈ రాజరాజేశ్వరస్వామి.. ఎంతో మహిమగల దేవుడని భక్తుల విశ్వాసం.క్షేత్రచరిత్ర/స్థలపురాణం: మాళవ ప్రభువైన రాజరాజ నరేంద్రుడు ఈ ఆలయాన్ని నిర్మించినట్లు పౌరాణిక ఆధారాలు చెబుతున్నాయి. వేములవాడను చాళుక్యులు రాజధానిగా చేసుకొని పాలించినట్లు చరిత్రలో ఉంది. చాళుక్య రాజులలో మొదటి రాజు వినయాదిత్య యుద్ధమల్లుడు, అతని కుమారుడు అరికేసరి, ఆ తర్వాత రెండో యుద్ధమల్లుడు వేములవాడ కేంద్రంగా రాజ్యాన్ని పాలించారు. చాళుక్య రాజుల్లో చివరివాడు.. భద్రదేవుడి కుమారుడైన మూడో అరికేసరి అని దేవస్థానంలో ఉన్న శిలాశాసనాల ద్వారా తెలుస్తోంది. ఆలయ ప్రత్యేకత: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ధర్మగుండంలో పుణ్యస్నానం చేసి కోడెమొక్కు చెల్లించడం ఈ ఆలయ ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. ఆ తర్వాతే భక్తులు స్వామిని దర్శించుకొని ప్రధాన పూజలైన కల్యాణం, అభిషేకం, అన్నపూజ, కుంకుమ పూజ, ఆకుల పూజ, పల్లకిసేవల వంటి కార్యక్రమాల్లో పాల్గొంటారు. భక్తుల్లో చాలామంది స్వామివారికి తమ తలనీలాలు సమర్పించి తమ ఎత్తు బంగారాన్ని(బెల్లం) స్వామికి మొక్కుగా చెల్లించి.. ఆపై దాన్ని స్వామి ప్రసాదంగా పంపిణీ చేస్తారు. ప్రతినెలా దాదాపు 10లక్షల మంది భక్తులు స్వామిని దర్శించుకొంటారని అంచనా.

ప్రధాన వేడుకలు: ఆలయంలో ఏటా మహాశివరాత్రి సందర్భంగా మూడురోజులపాటు వైభవంగా జాతర నిర్వహిస్తారు. సుమారు 5-6 లక్షల మంది భక్తులు స్వామిని దర్శించుకుంటారు. ఆపై శ్రీరామనవమి సందర్భంగా జరిగే శివ కల్యాణోత్సవాలు ఈ క్షేత్రం ప్రత్యేకతల్లో ఒకటిగా చెప్పుకోవచ్చు. పదివేలమంది హిజ్రాలు, 25 వేల మంది శివపార్వతులు శ్రీరామనవమి రోజున శివుడిని పెళ్లాడతారు. అలాగే.. త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు, ముక్కోటి ఏకాదశి, దసరా నవరాత్రోత్సవాలూ ఇక్కడ విశేషంగా నిర్వహిస్తారు. మాస శివరాత్రి, ఏకాదశి రోజున స్వామికి ప్రత్యేకపూజలు నిర్వహిస్తారు. మహాశివరాత్రి రోజున స్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశిపూజ, మహాలింగార్చన చేస్తారు. ఇందులో పాల్గొనే దంపతులతో పాటు కుటుంబసభ్యులను అనుమతిస్తారు. కల్యాణపూజలో పాల్గొన్న భక్తులకు 20లడ్డూలు, భోజన వసతి కల్పిస్తారు.

ఆలయాన్ని ఉదయం 4 గంటలకు తెరిచి రాత్రి 10.20 గంటలకు పవళింపుసేవ అనంతరం మూసివేస్తారు.

ధర్మదర్శనం ఉచితం, ప్రత్యేక దర్శనం రూ. 20, ప్రత్యేక ప్రవేశదర్శనం రూ. 100

సాధారణ దర్శనం: ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు, మధ్యాహ్నం 1.30 నుంచి సాయంత్రం 6 గంటల వరకు, రాత్రి 7.30 నుంచి 8.30 వరకు

ప్రత్యేక దర్శనం: ఉదయం 7 గంటల నుంచి రాత్రి 7.30 వరకు. ఒక టికెట్‌పై నలుగురిని మాత్రమే అనుమతిస్తారు.

ప్రత్యేక దర్శనం టికెట్లకు పరిమితి లేదు.

దర్శ సమయాల్లో ఎలాంటి విరామం లేదు.

ప్రత్యేక దర్శనం టికెట్ల వివరాలు: ప్రత్యేక దర్శనం రూ. 20, త్వరిత దర్శనం రూ. 100

ఆలయప్రాంగణంలోని ఉప ఆలయాలు

, అనంతపద్మనాభస్వామి ఆలయం, బాలా త్రిపురసుందరీదేవి ఆలయం, మహిషాసురమర్ధిని ఆలయం, ఆంజనేయస్వామి ఆలయం.

ఉపాలయాల్లో ప్రత్యేక పూజలు లేవు. అన్ని చోట్లా ఉచిత దర్శనమే.

ఆర్జిత సేవలు.. ప్రధానపూజలు

ఆలయంలో.. తెల్లవారుజామున 4.35 గంటల నుంచి 5 గంటల వరకూ ఉచిత సర్వదర్శనం.

ధర్మదర్శనం, అభిషేకం ఉదయం 6.15 నుంచి 11.30 వరకు ఉచితంగా ఉంటుంది.

అన్నపూజ మధ్యాహ్నం 12.15 నుంచి 2 గంటల వరకు.. టికెట్ ధర రూ. 200, రూ. 600.

బిల్వార్చన, శివార్చన మధ్యాహ్నం 2.30 నుంచి 6 వరకు, టికెట్ ధర రూ.600.

ఆకుపూజ రూ. 150, మహాపూజ రూ. 100, పల్లకిసేవ రూ. 200, పెద్దసేవలు రూ. 350.

నిత్యకల్యాణం ఉదయం 10.30 నుంచి 12.30 వరకు.. టికెట్ ధర రూ. 1000.

అన్నపూజల నివేదన: ఉదయం 11.40 నుంచి మధ్యాహ్నం 12.10 వరకు.. టికెట్ ధర రూ. 200

శ్రీ సత్యనారాయణస్వామి వ్రతం మధ్యాహ్నం 1 గంట నుంచి 3 వరకు, టికెట్ ధర రూ. 350

కుంకుమపూజ ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు, టికెట్ ధర రూ. 150

మహాలింగార్చన సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8.30 వరకు... టికెట్ ధర రూ. 1000

గండదీపార్చన ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8.30 వరకు.. టికెట్ ధర రూ. 5

కోడెమొక్కులు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8.30 వరకు.. టికెట్ ధర సాధారణం రూ. 100, ప్రత్యేకం రూ. 200

ఆలయంలో పూజలకు ఆన్‌లైన్ సౌకర్యం లేదు.

ఆలయ ప్రాంగణంలోని ఉప ఆలయాలైన రామాలయం, అనంతపద్మనాభస్వామి ఆలయం, బాలత్రిపురసుందరీదేవి ఆలయం, మహిషాసురమర్ధిని ఆలయం, ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేకపూజలు లేవు. దేవతామూర్తుల పూజలు, టికెట్లు, పల్లకిసేవలు, పెద్దసేవలు, కల్యాణాలు

ఆలయంలో నిర్వహించే పూజలు నిర్వహించే సమయాలు

మధ్యాహ్న పూజ ప్రదోషకాల పూజ నిశికాల పూజఆలయంలో ఇతర పూజలు మాస శివరాత్రికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, మహాలింగార్చన ఆరుద్ర నక్షత్రం సందర్భంగా మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, ప్రదోశపూజ పునర్వసు నక్షత్రం రోజున మహాన్యాసపూర్వ ఏకాదశ రుద్రాభిషేకం, ఉప ఆలయాల్లో సదస్యం రేవతి నక్షత్రం సందర్భంగా మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, ఉపాలయంలో సదస్యంప్రత్యేక రోజులు.. విశిష్ట పూజల

# హనుమాన్ చాలీసా పఠించడం వల్ల ఎన్ని ప్రయోజనాలో తెలుసా...



హిందూ మత విశ్వాసాల ప్రకారం, హనుమంతుడిని కలియుగ ప్రత్యక్ష దైవంగా పరిగణిస్తారు. ఆంజనేయుడి దర్శనంతో తమ జీవితంలోని కష్టాలన్నీ తొలగిపోతాయని నమ్ముతారు. 2023 హిందూ పురాణాల ప్రకారం, ఆంజనేయ స్వామికి ఎంతో విశిష్టత ఉంది. చిరంజీవి అయిన మారుతీ నేటికీ భూమి తిరుగుతున్నాడని చాలా మంది నమ్మకం. ఆంజనేయుడిని ఆరాధించడం వల్ల ఇంట్లో సంతోషం, ఆనందం, సంపద, సానుకూల శక్తి పెరుగుతాయని నమ్ముతారు. ఇదిలా ఉండగా.. శ్రీరాముడికి భక్తుడైన ఆంజనేయ స్వామిని ప్రసన్నం చేసుకుంటే శ్రీరాముని ప్రత్యేక అనుగ్రహం లభిస్తుంది. అంతేకాదు హనుమాన్ చాలీసా పఠించడం వల్ల మన జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుంది. ఈ నేపథ్యంలో హనుమాన్ జయంతి రోజున హనుమంతుడిని పూజించి.. హనుమాన్ చాలీసా పఠించడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం... హనుమంతుడు శ్రీరామునికి గొప్ప భక్తుడు. హనుమ భక్తికి మెచ్చి శ్రీరాముడు ప్రసన్నుడయ్యేవాడని పురాణాల్లో వివరించబడింది. ఎక్కడై శ్రీరామ కీర్తనలు, రామ కథలు, రాముని పాటలు వస్తాయో.. అక్కడ ఆంజనేయస్వామి ఏదో ఒక రూపంలో వస్తారని, భక్తుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తారని చాలా మంది నమ్ముతారు. అలాగే మంగళవారం నాడు రావి ఆకులపై బెల్లం నూనెతో కలిపిన మిశ్రమాన్ని తీసుకుని, ఆ ఆకులపై రాముని పేరు రాసి ఆంజనేయుడికి నైవేద్యంగా పెడితే కష్టాల నుంచి విముక్తి లభిస్తుంది.

వాస్తు ప్రకారం, ఇంట్లో హనుమాన్ ఫోటో పెట్టాలనుకుంటే.. ఈ విషయాలు గుర్తుంచుకోండి...!

దుష్ట శక్తుల ప్రభావం తొలగిపోయేందుకు..

జయ హనుమాన జ్ఞానగుణసాగర

జయ కపీశ తిహుం లోక ఉజాగర..

రామదూత అతులితబలధామ

అంజనీ పుత్ర పవనసుతనామా..

ఈ శ్లోకాన్ని హనుమాన్ జయంతి రోజున ఒక్కసారి పఠిస్తే చాలు దుష్ట శక్తుల నుంచి విముక్తి లభిస్తుందని.. అంతేకాదు కొండంత ధైర్యం వస్తుందని పండితులు చెబుతారు. ఈ శ్లోకాలన్నీ పరమ పవిత్రమైన హనుమాన్ చాలీసాలో ఉన్నాయి.

**మంగళ, శనివారాల్లో..**

ఆంజనేయ స్వామికి సింధూరం అంటే ఎంతో ఇష్టం. తనకు ఎంతో ప్రీతికరమైన మంగళవారం, శనివారాల్లో పచ్చిమిర్చి సమర్పించడం వల్ల శుభప్రదంగా పరిగణించబడుతుంది. అంతేకాకుండా, హనుమంతునికి శనగలను సమర్పించడం ద్వారా అన్ని రకాల ప్రతికూల శక్తుల నుంచి విముక్తి లభిస్తుంది. హనుమాన్ చాలీసాను ప్రతిరోజూ పఠించడం వల్ల వ్యక్తి జీవితంలోని కష్టాలన్నీ తొలగిపోతాయని, వారి జీవితంలో ఎలాంటి సమస్యా ఉండదని చాలా మంది నమ్ముతారు.

హనుమాన్ చాలీసా పఠించే వ్యక్తికి బలం, తెలివి, మేధస్సు పెరుగుతుంది.. అదే విధంగా అన్ని రకాల దుఃఖాలన్నీ దూరమవుతాయి. హనుమంతుడిని సానుకూలతకు చిహ్నంగా పరిగణిస్తారు. వాయుపుత్రుడైన హనుమంతుడిని భక్తి శ్రద్ధలతో పూజించడం వల్ల అన్ని రకాల వ్యాధుల నుంచి విముక్తి లభిస్తుందని, ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంటారని, ఆంజనేయుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని చాలా మంది నమ్ముతారు.

# గరుడ పురాణంలో దానధర్మాల విశేషాలు..



హిందూ మతంతో పాటు ఏ మతంలో అయినా దాన ధర్మాలు చేయడం చేయడం అనేది ఒక పుణ్య కార్యంగా పరిగణించబడుతుంది. ఎవరైతే తమ సామర్థ్యం మేరకు నిరుపేదలకు, నిస్సహాయులకు దానధర్మాలు చేస్తారో.. వారికి మరణానంతరం కూడా ఎంతో పుణ్య ఫలం లభిస్తుందని గరుడ పురాణంలో వివరించబడింది. ఈ సందర్భంగా గరుడ పురాణం ప్రకారం, దానధర్మాల ప్రాముఖ్యత ఏమిటి, గరుడ పురాణం ప్రకారం ఎవరికి దానం చేయాలి.. దాన ధర్మాలు చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలగనున్నాయనే ఆసక్తికరమైన విశేషాలను ఇప్పుడు తెలుసుకుందాం...

దానధర్మాలు చేయడం వల్ల పుణ్యఫలాలు పెరుగుతాయని, ఈ జన్మలోనే కాకుండా వచ్చే జన్మలోనూ మంచి ఫలాలు వస్తాయని నమ్ముతారు. గరుడ పురాణంలోని ఆచార కాండలో, నీతిసార అధ్యాయంలో, సంతోషకరమైన, సంపన్నమైన జీవితం కోసం ఏమి చేయాలనే వివరాలు ప్రస్తావించబడ్డాయి. అందులో ముఖ్యమైన విషయం దానధర్మాలు. వీటిని ఎవరైతే తమ జీవితంలో అలవర్చుకుంటారో వారికి ధనానికి అస్సలు లోటుండదని గరుడ పురాణంలో వివరించబడింది.

దానధర్మాల ప్రాముఖ్యత..

గరుడ పురాణం ప్రకారం, పేదవారు ఎప్పటికీ దాన ధర్మాలు చేయకూడు. పేదవారిగా ఉన్నప్పుడు దానం చేయడం వల్ల మరింత పేదలుగా మారొచ్చు. కాబట్టి పేరు ప్రతిష్టల కోసం దానధర్మాలు చేయడం మానుకోండి. అయితే ఎవరు దానం చేయాలంటే.. ఒక వ్యక్తి తాను సంపాదించిన సొమ్ము లేదా ఆస్తిలో పదో వంతు అంటే పది శాతం వరకు దానం చేయాలని శాస్త్రాల్లో వివరించబడింది. ఎవరికైతే అవసరం ఉంటుందో వారికే దానం చేయాలి. అప్పుడే మీరు చేసిన దానానికి తగిన ఫలితాలు లభిస్తాయి.

డబ్బులు ఎక్కువగా ఉండే వారు..


ఎవరి దగ్గర అయితే ఎక్కువ డబ్బులు ఉంటాయో వారు కచ్చితంగా పేదలకు సహాయం చేయాలి. దీని వల్ల మీకు ప్రయోజనం చేకూరుతుంది. అలాగే తల్లిదండ్రులు తమ బిడ్డలకు ఎల్లప్పుడూ మంచి మర్యాదల గురించి నేర్పించి, వారిని సంస్కారవంతులుగా తయారు చేయాలి. ఇలా చేయని వారి తల్లిదండ్రులకు సమాజంలో అవమానాలు ఎదురవుతాయి.

స్వప్రయోజనాల కోసం దోపిడీలు చేయకండి..

మీ స్వలాభం కోసం ఎవరికీ చెడు చేయకూడదు. ఎవరి దగ్గర దోపిడీ చేయడం వంటివి చేయకండి. ఒకవేళ ఇలా చేస్తే మీరు కఠినమైన శిక్షను ఎదుర్కోవాల్సి వస్తుంది. అలాగే ఇతరులను మీ స్వప్రయోజనాల కోసం వాడుకున్నప్పుడు కూడా మీరు తాత్కాలికంగా సంతోషపడినప్పటికీ, దాని వల్ల మీకు తర్వాత కఠినమైన శిక్షలు అమలవుతాయి.

అన్యాయం, మోసం చేసే వ్యక్తులకు ఎప్పటికీ దాన ధర్మాలు చేయకండి. అలాంటి వ్యక్తులకు ఎంత వీలైతే అంత దూరంగా ఉండాలి. అయితే ఎల్లప్పుడూ మంచి లేదా నీతి నిజాయితీగా ఉండే వ్యక్తులతో కలిసి ఉండాలి. వీరి వల్ల సమాజంలో మీకు గౌరవం, ప్రతిష్ట లభిస్తుంది.

# కలలో కైలాసనాథుడు కనిపిస్తే అదృష్టం కలిసొస్తుందా లేదా కష్టాలు పెరుగుతాయా?



మీకు వచ్చే కలల్లో అకస్మాత్తుగా శివ లింగాన్ని దర్శించుకున్నట్టు, శివ లింగానికి పూజ చేస్తున్నట్టు కనిపిస్తే.. ఆశ్చర్యకరమైన ఫలితాలొస్తాయి. అయితే కలలో శివ లింగం కనిపించినప్పుడు ఏం జరుగుతుంది.. దాని అర్థం ఏంటి.. శుభమా లేదా అశుభానికి సంకేతాలా.. ఇప్పుడే చూసెయ్యండి... మనలో ప్రతి ఒక్కరికీ నిద్రలోకి జారుకున్న వెంటనే కలలొస్తుంటాయి. కొందరికీ అద్భుతమైన కలలొస్తే.. మరికొందరికి పీడ కలలు వస్తుంటాయి. ఇలా వచ్చినప్పుడు నిద్ర మత్తులో నుంచి సడన్ లేస్తూ ఉంటాం. అలాంటివి నిజ జీవితంలో జరగకూడదని, దేవుడిని ప్రార్థిస్తు ఉంటారు చాలా మంది. అయితే స్వప్నశాస్త్రంలో మనకొచ్చే కలలు, వాటికి సంబంధించిన అర్థాలేంటో పూర్తిగా వివరించబడింది.

ఈ నేపథ్యంలో స్వప్నశాస్త్రం ప్రకారం, కలలో శివయ్యను చూడటం వల్ల మీ జీవితంలో పురోగతి లభిస్తుంది. అంతేకాదు మీ కోరికలు నెరవేరేందుకు శుభ సంకేతాలొస్తాయి. అంతేకాదు మీ జీవితంలో ఎదురయ్యే అడ్డంకులన్నీ సులభంగా తొలగిపోతాయి. అయితే కలలో ఎలాంటి శివ లింగాన్ని చూస్తే, ఎలాంటి ఫలితాలొస్తాయి.. కైలాసనాథుడు కలలో వివిధ రూపాలలో దర్శనమిస్తే.. వాటి అర్థాలేంటనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**శివ లింగానికి పూజ చేస్తున్నట్లు..**

స్వప్నశాస్త్రం ప్రకారం, మీకు వచ్చే కలల్లో ఈశ్వరుడి విగ్రహం లేదా శివ లింగాన్ని చూడటం వల్ల శుభప్రదమైన ఫలితాలొస్తాయి. శివయ్యను కలలో ఏ రూపంలో చూసినా మీ జీవితంలో అద్భుతమైన మార్పులొస్తాయని నమ్ముతారు. శివ లింగానికి జలాభిషేకం చేయడం లేదా కలలో శివుడిని పూజిస్తున్నట్లు కనిపిస్తే.. త్వరలో మీరు ఏదైనా ముఖ్యమైన పనుల్లో శుభ ఫలితాలను పొందుతారు.

**కలలో శివయ్య శరీరం కనిపిస్తే..**

మీకొచ్చే కలల్లో మహాదేవుని శరీరం కనిపిస్తే, అది చాలా శుభప్రదంగా పరిగణించబడుతుంది. మీ వ్యక్తిగత జీవితంలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పనులు జరగనున్నాయని నమ్ముతారు. అంతేకాదు మీరు చేపట్టే ప్రతి ప్రయత్నంలోనూ విజయం సాధిస్తారు. ఆ పరమేశ్వరుని అనుగ్రహం మీపై ఎల్లప్పుడూ ఉంటుంది.

**కలలో శివుడిని పూజ చేస్తున్నట్టు కనిపిస్తే..**

మీ కలలో శివ లింగాన్ని పూజించడాన్ని మీరు చూసినట్లయితే, మీ జీవితంలో అన్ని రకాల అడ్డంకులన్నీ తొలగిపోతాయని, త్వరలో మీకు మంచి రోజులు రాబోతున్నాయని అర్థం. అంతేకాదుమీ కోరికలన్నీ త్వరలో నెరవేరే అవకాశం ఉంది. కలలో శివ లింగానికి పాలాభిషేకం చేస్తున్నట్లు కనిపిస్తే.. మీకు శివయ్య అనుగ్రహం లభించిందని అర్థం.

# లాభాలు కురిపిస్తున్న పూల సాగు..

# ఎకరాకు 4 లక్షల దాకా ఆదాయం పొందుతున్న రైతన్న

పాలిహౌజ్ సిరుల పంట కురుపిస్తున్నది. ప్రభుత్వ సాయంతో రైతన్నలు ఆర్థికంగా ఎదుగుతున్నారు. పూల సాగుతో మంచిగా లాభాలను ఆర్జిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల పరిధిలోని కొత్తగూడ తదితర గ్రామాలకు చెందిన రైతులు.. ప్రభుత్వ సాయంతో అర ఎకరంలో పాలిహౌజ్ ఏర్పాటు చేసుకున్నారు. సిరుల పంట కురుపిస్తున్నది. ప్రభుత్వ సాయంతో రైతన్నలు ఆర్థికంగా ఎదుగుతున్నారు. పూల సాగుతో మంచిగా లాభాలను ఆర్జిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల పరిధిలోని కొత్తగూడ తదితర గ్రామాలకు చెందిన రైతులు.. ప్రభుత్వ సాయంతో అర ఎకరంలో పాలిహౌజ్ ఏర్పాటు చేసుకున్నారు. వివాహాది శుభకార్యాలకు, బొకేల తయారీకి అవసరమైన పూల సాగును చేపట్టి మంచి రాబడిని సాధిస్తూ.. ఆదర్శంగా నిలుస్తున్నారు.

తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో పాలిహౌజ్‌తో పూలను సాగు చేస్తున్న రైతులు.. ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు. తోటలో పండించిన పూలను కూలీలు సేకరించి.. ఓ గదిలో భద్రపరుస్తారు. అక్కడ పూల గుత్తిని తయారు చేసి, ప్రతి పువ్వుకు ప్లాస్టిక్ కవర్‌తో భద్రపరిచి, పదింటిని ఒక గుత్తిగా తయారు చేసి పేపర్ అట్టలో భద్రపరిచి రవాణా చేస్తారు. ఇక్కడ పండించిన పూలను హైదరాబాద్‌తో పాటు ఇతర రాష్ట్రాలు ఢిల్లీ, రాజమండ్రి, విజయవాడ, బెంగళూరు తదితర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు. ఒక్కో మొక్కకు రూ.25 చొప్పున అర ఎకరానికి 12 వేల మొక్కలను నాటుతున్నారు. ఇవి మూడేండ్ల వరకు నెలకు ఒకసారి పంటనిస్తాయి.

**మొక్క నాటే ముందు..**

ఎకరాకు రూ.6 లక్షల నుంచి 8 లక్షల వరకు పెట్టుబడి అవుతుందని, పెండ్లి సీజన్‌లో రూ. 12 లక్షల వరకూ, అన్ సీజన్‌లో రూ.10 లక్షల వరకు వస్తుందని, ఇక ఖర్చులు తీసివేయగా, ఆదాయం దాదాపుగా రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు మిగులుతుందని పలువురు రైతులు చెప్పారు. ఇలా మూడేండ్ల వరకు నిరంతరం పూల దిగుబడితో పాటు ఆదాయం వస్తున్నది. మొక్క నాటే ముందు పెద్ద కట్టలా ఏర్పాటు చేసి కట్టపై మొక్కలను నాటిస్తారు. నీటి ఎద్దడి లేకుండా బోర్లు వేశారు. ఈ బోర్ల నీటిని డ్రిప్ సాయంతో మొక్కలకు నీరందించి పంటలను పండిస్తున్నారు. డ్రిప్పుతో నీరు నేరుగా మొక్క వేరుకు పారడంతో పాటు నీరు ఆదా అవుతుంది. ఏ మొక్క అయిన తెగులు బారిన పడితే తక్షణమే గుర్తించి తగిన మోతాదులో మందులు వాడుతుంటారు. వీటికి చీడపీడలు సోకడం కూడా తక్కువే.

**పెళ్లిళ్ల సీజన్‌లో మంచి ధర వస్తుంది**

పెళ్లిళ్ల సమయంలో తాము పండించే పూలకు మంచి రేటు వస్తుంది. పొలంలో జల్బర పూలను వేశాను. ప్రతి రోజు పూలను కోసి హైదరాబాద్‌తో పాటు నగరంలో విక్రయిస్తాను. మేము పండించిన పూల బొకేలతో పాటు శుభాకార్యాలకు పనికి వస్తాయి. మంచి ఆదాయం వస్తున్నది. ప్రభుత్వ సాయం అందడంత పాలిహౌజ్‌లో పూల సాగును చేపడుతున్నాం.

**అంజిరెడ్డి, రైతు కొత్తగూడ**

రోజుకు 2 వేల పూలుఇక్కడ నిత్యం 2 వేల పూలు చేతికందుతాయి. ఒక్క గుత్తికి రూ.40 నుంచి రూ.60 వరకు ఆదాయం వస్తోంది. ఇక్కడి నుంచి హైదరాబాద్‌తో పాటు ఇతర రాష్ట్రాలకు నగరాలకు పంపుతున్నా. పాలిహౌజ్‌లోనే సాగు చేయడంతో ఎండాకాలంలోనూ మంచి దిగుబడి వస్తుంది. కరువు పరిస్థితుల్లో ప్రతి రోజు 5 మందికి పైగా కూలీలకు చేతినిండా ఉపాధి చూపుతున్నా. మంచి లాభాలు వస్తున్నాయి. పాలిహౌజ్ సాగుతో సంతోషంగా ఉన్నా.



## తొలకరిలో పాడి పశువులలో వ్యాధులు రాకుండా వేయించాల్సిన టీకాలు - టీకాలే శ్రీరామరక్ష



వర్షాకాలం అంటే వ్యాధుల కాలం. ఇప్పటిదాకా సెగలు పుట్టించిన ఎండలతో మూగ జీవాలు అల్లాడిపోయి ఉంటాయి. ఎండలు తర్వాత పడే తొలకరి జల్లులు, ఏర్పడే వాతావరణ వ్యత్యాసాల వలన పశువులలో రోగ నిరోధక శక్తి క్షీణిస్తుంది. అంతే కాక క్రొత్త నీరు, క్రొత్త పచ్చిక రోగాలకు కారణం అవుతాయి. ఈగలు, దోమలు, కొట్టాలలో ఆరని తేమ వంటివి వ్యాధుల వ్యాప్తికి కారణం అవుతున్నాయి. వర్షాకాలంలో పశువులలో గొంతు వాపు, జబ్బ వాపు, పొదుగు వాపు, గురక రోగం వంటి వ్యాదులు వచ్చే అవకాశం కలదు.

చికిత్స కన్నా నివారణ మేలు, ఇది అందరికీ తెలిసిన విషయమే. వ్యాధి సోకాక వేలు ధారపోసి వైద్యం చేయించే కన్నా రాకుండా ముందు జాగ్రత్తగా టీకాలు వేయించడం మంచిది.నివారణ కన్నా నిరోధం ముఖ్యం కాబట్టి పశు శాలలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు , ముందు జాగ్రత్తగా టీకాలు వేయించడం కూడా చాలా ముఖ్యం.ఈ తొలకరిలో ముఖ్యమైన సమస్య ఏమిటి అంటే ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుంది అలాగే ఉష్ణోగ్రత తో పాటు వాతావరణంలో తేమ ఎక్కువగా ఉంటుంది. ఇలా ఉష్ణోగ్రత ఎక్కువగా వుండి అలాగే ఉష్ణోగ్రత తో పాటు వాతావరణంలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు పశువులు ఒత్తిడికి గురై కొన్ని రకాల వ్యాధులు వచ్చే అవకాశం కలదు కాబట్టి జాగ్రత్తలు తీసుకోవాలి. వర్షాలు పడగానే సాధారణంగా క్రొత్త గడ్డి వస్తది ఈ గడ్డి పెరగటంతో పాటు దోమలు, జోర్రు ఈగలు సంతతి కూడా పెరుగుతుంది. ఈ దోమలు, జోర్రు ఈగలు ద్వారా కొన్ని రకాల వ్యాధులు వ్యాప్తి చెందుతాయి కాబట్టి ఈ సమయంలో పాడి రైతులు బ్యూటాక్స్ లాంటివి పశువుల షెడ్ లో పిచికారి చేయాలి, అలాగే హైటెక్ లాంటి ఇంజెక్షన్ ఇప్పించడం ద్వారా

**వీటిని నివారించవచ్చు.**

తొలకరి వర్షాలు పడినప్పుడు పశువుల కోట్టాలలో నీరు నిల్వ ఉండటం వలన ఆ నీళ్ళల్లో నట్టలు గ్రుడ్లు ఉండే అవకాశం ఉంటది. తొలకరిలో నెమటోడ్స్ ఇన్ఫెక్షన్ ఎక్కువగా ఉంటది కాబట్టి వీటి వలన పశువులలో రక్తహీనత, అలాగే పారుకోవటం వంటివి ఉంటాయి కాబట్టి పశువులకు ఈ నట్టల నివారణ మందును కూడా తాగించాలి. తరువాత ఈ తొలకరి వర్షాలలో హీట్ స్ట్రెస్ , హ్యుమిడిటి స్ట్రెస్ కారణంగా కొన్ని బాక్టీరియా రోగాలు కూడా వచ్చే అవకాశం కలదు. వీటిలో ముఖ్యమైనవి గొంతు వాపు, జబ్బ వాపు, గురక రోగం వచ్చే అవకాశం కలదు, ఎక్కువగా పెద్ద పశువులలో నల్ల పశువులకు వచ్చే అవకాశం కలదు కాబట్టి తొలకరికి ముందే టీకాలు,

**టీకాలు వేయించాలి...**

తొలకరికి ముందే రైతులు షెడ్స్ కురవకుండ జాగ్రత్తలు తీసుకోవాలి అలాగే మురుగు నీరు నిల్వ వుండే గుంటలు ఉంటే వాటిని మట్టితో కప్పాలి.షెడ్ హై లెవెల్ నుండి లో లెవెల్ ఉండేలా చూసుకుంటే ఒకవేళ వర్షం నీరు పడిన నిల్వ వుండకుండా క్రిందికి పోతాయి మరియు క్రిందికి పోయేలా మురుగు కాల్వలు ఏర్పాటు చేసుకోవాలి. ఇలా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవటం ద్వారా రోగాలు రాకుండా చూసుకోవచ్చు. హీట్ స్ట్రెస్,హ్యుమిడిటి స్ట్రెస్ ఉంటది కాబట్టి సమతుల్య ఆహారం అంటే పచ్చి మేత, ఎండు గడ్డి, దాణా, ఖనిజ లవణాలు ఇవ్వడం ద్వారా తొలకరిలో వచ్చే స్ట్రెస్ ని అధిగమించవచ్చు.పశువుల కొట్టాలోలో ముఖ్యంగా నీరు నిల్వ ఉండే ప్రదేశం లో పొడి సున్నం చల్లుకోవాలి.

**టీకాలు వేయించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు :**

- టీకాలు వాతావరణం చల్లగా ఉన్నపపుడు అనగా ఉదయం గాని, సాయంత్రం గాని వేయించాలి.
- వ్యాధిగ్రస్తమైన పశువులకు ఎట్టి పరిస్థితుల్లోనూ టీకాలు వేయించకూడదు, కేవలం ఆరోగ్యవంతమైన పశువులకు మాత్రమే వేయించాలి.
- ఒక టీకా వేసిన 10-15 రోజుల తర్వాత మాత్రమే ఇంకో టీకా వేయించాలి.

## ఈ కోడి మాంసం కిలో 1200 రూపాయలు..!



కరోనా తర్వాత అందరూ ఉద్యోగం కన్నా వ్యాపార చేసుకోవడమే మేలు అన్ని అనుకుంటున్నారు. సొంత గ్రామంలో ఉండి అక్కడే వ్యాపారం చేసుకోవడానికి అందరూ ఇష్ట పడుతున్నారు. గ్రామంలోనే ఉంటూ లక్షల్లో లాభాలిచ్చే బిజినెస్ ఐడియాలతో వ్యాపారం చేయాలి అనుకున్న వారికి కడక్‌నాథ్ కోళ్ల వ్యాపారం మార్కెట్లో ఈ మధ్య కాలంలో బాగా సందడి చేస్తుంది. కడక్‌నాథ్ కోళ్లు నలుపు రంగులో ఉండి, వాటి రక్త మాంసాలు కూడా నల్లగానే ఉంటాయి.కడక్‌నాథ్ కోళ్ళలో కొలెస్ట్రాల్ తక్కువగా ఉండటం వల్ల హార్ట్, షుగర్ పేషెంట్ల ఈ కోళ్లను తిన్నడం ఆరోగ్యానికి మంచిది. ఈ కడక్‌నాథ్ కోళ్ళలో ఐరన్, ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. కడక్‌నాథ్ కోళ్లను తిన్నడం వల్ల శరీరానికి చాలా పోషకాలు లభిస్తాయి. అందువల్ల మార్కెట్లో ఈ కోళ్ళకి మంచి డిమాండ్ ఉంది.మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో కడక్‌నాథ్ కోళ్లను ఎక్కువగా పెంచుతున్నారు. ఈ ప్రాంతాల్లో కోడక్‌నాథ్ కోళ్లను కాలీమాసీ అని అంటారు. ఈ రాష్ట్రాల్లో కోడక్‌నాథ్ కోళ్ళకి మంచి డిమాండ్ ఉండటంతో కృషి విజ్ఞాన కేంద్రాలు కడక్‌నాథ్ కోడి పిల్లలను అందిస్తుంది. ఈ కడక్‌నాథ్ కోళ్లు మధ్యప్రదేశ్‌లోని ఝబువా జిల్లాలో పుట్టడం వల్ల ఆ కడక్‌నాథ్ కోళ్లుకు జిఐ ట్యాగ్ కూడా ఇచ్చారు.

ఈ కడక్‌నాథ్ కోళ్ల వ్యాపారాన్ని మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వాలు సబ్సిడీలు, పథకాలు ఇస్తున్నారు. ఛత్తీస్‌గఢ్‌లో కడక్‌నాథ్ కోళ్ల వ్యాపారానికి 53,000 పెట్టుబడి అవుతుంది. ఈ 53,000 పెట్టుబడిని ప్రభుత్వ అకౌంట్లో డిపాజిట్ చేస్తే, ప్రభుత్వమే 1000 కోడిపిల్లలు, 30 కోళ్ల జాలీ, 6 నెలల పాటు ఉచిత దాణాను ఇచ్చి టీకా, ఆరోగ్య సంరక్షణ బాధ్యతను కూడా ప్రభుత్వమే తీసుకుంటుంది. ఈ కోళ్ల మార్కెటింగ్ కూడా ప్రభుత్వం సహాయం చేస్తుంది.ఒక్క కడక్‌నాథ్ కోడిపిల్ల 70-100 రూపాయలు ఉంటుంది. ఈ కడక్‌నాథ్ కోడి గుడ్డు 20-30 అమ్ముతున్నారు.ఇతర రాష్ట్రలో 1000 కడక్‌నాథ్ కోడిపిల్లలతో వ్యాపారికి షెడ్ నిర్మించడానికి, కేజ్‌లల్లో పెంచడానికి, దాణా, ఇతర ఖర్చులు 4 లక్షలు వరకి పెట్టుబడి అవుతుంది. ఈ కడక్‌నాథ్ కోడిపిల్లలలు మూడు నాలుగు నెలల్లో అమ్ముకోవచ్చు.


ఒక్క కడక్‌నాథ్ కోడి రెండు కిలోల వరకి పెరుగుతుంది. ఒక కిలో కడక్‌నాథ్ కోడి 1000-1200 వరకు మార్కెట్లో అమ్ముతున్నారు. ఈ కోళ్ల వ్యాపారం ఆన్లైన్ ద్వారా కూడా చేస్తున్నారు. ఆన్లైన్లో ఒక కోడి 800 వరకి అమ్ముతున్నారు. 1000 కోడి పిల్లలతో వ్యాపారం చేస్తే 9 లక్షల వరకి లాభాలు వస్తాయి.

## పాడి పరిశ్రమ కలిగిన ప్రతి రైతు తప్పనిసరిగా తెలుసుకోవాల్సిన విషయం ఏమిటంటే? ఛాఫ్ కట్టర్ ప్రాముఖ్యత..

: వ్యవసాయ అనుబంధ రంగాల్లో ప్రథమ స్థానంలో ఉండి రైతుకు చేదోడు వాదోడుగా ఉంటూ ప్రథమ స్థానంలో వున్న లాభసాటి పరిశ్రమ పాడి పరిశ్రమ. ఈ పరిశ్రమ నిర్వహణలో 60-70% వ్యయం ఒక్క పోషణ కే అవుతుంది. పచ్చి మేతలతో పాటు ఎండు గడ్డి, దాణాలను కలిపి అందించగలిగితే పోషణ వ్యయం నియంత్రణలో ఉంటుంది. అయితే చాలా మంది రైతులు పచ్చి గడ్డి , ఎండు గడ్డిని ముక్కలు చేయకుండా డైరెక్ట్ గా అలానే మేత గా ఇస్తారు . దీని వల్ల పశువులు తిన్న దానికంటే వృధా చేసేదే ఎక్కువగా వుంటుంది.

కాండం లావుగా ఉండే మొక్కజొన్న, జొన్న, సజ్జ లాంటి గ్రాసాలను మేపినప్పుడు దాదాపు గా 50% కు పైగా తినకుండా అలానే వదిలేస్తాయి.అలా కాకుండా మేతలను పూర్తీ గా వినియోగించుకోవాలి అంటే వాటిని చిన్న చిన్న ముక్కలుగా అందిచడం వలన పశువులు సులభంగా తినగలుగుతాయి . అంతేకాక మేతలు వృధా కాక నూరు శాతం సద్వినియోగం అవుతాయి .పశు గ్రాసాలను ముక్కలుగా చేయటానికి ఛాఫ్ కట్టర్ అనే పరికరం అందుబాటులో ఉంది. రైతులు తమకున్న పశు సంఖ్యను బట్టి ఈ ఛాఫ్ కట్టర్ ను ఎంపిక చేసుకోవాలి.

ముఖ్యంగా ఈ ఎండుగడ్డి ని పశువుల కి మేత గా వేసినప్పుడు పశువుల కాళ్ళ క్రింద పడి వాటి మలముత్రాలతో కలిసి సుమారు 50% వృధా అయ్యే అవకాశం కలదు అలాగె మొక్కజొన్న లాంటి పచ్చి పశు గ్రాసాలు ముక్కలు చేయకుండా అదే విధంగా పశువుల కి మేత గా వేసినప్పుడు వాటి కాండం గట్టిగా వుండటం వలన అవి సరిగ్గా నెమర వేయకపోవడం వలన వృధా అయ్యే అవకాశం కలదు. కొన్ని సందర్భాలలో నోటి లోపల గాయాలు అయ్యే అవకాశం కూడా ఉంటుంది. అదేవిధంగా పళ్ళు కూడా బలహీన పడే పరిస్థితులు ఉంటాయి.గడ్డి వృధా కాకండా పశువులు మంచిగా తినాలి అంటే ఈ గడ్డిని ఛాఫ్ కట్టర్ ద్వారా ముక్కలగా చేసుకొని పశువులకు మేత గా ఇవ్వాలి. ఎక్కువ మొత్తం లో పశువుల ను పెంచే రైతులు ఈ ఛాఫ్ కట్టర్ ను తప్పని సరిగా వినియోగించాలి.దీనివలన లేబర్ ఖర్చు ఆదా చేయవచ్చు, అలాగె పశు గ్రాసాలు కూడా సమర్ధవతంగా వినియోగించవచ్చు. చిన్న చిన్న ముక్కలుగా చేసి పశువులకు మేత ఇవ్వడం వలన 90% పశు గ్రాసాన్ని సమర్ధవతంగా వినియోగించవచ్చు. ఈ ముక్కలు చేసిన పశు గ్రాసాన్ని పశువులు సులభంగా, ఇష్టంగా, మంచిగా నెమర వేసి తింటాయి. ఇలా తినడం వలన జీర్ణశక్తి ప్రక్రియ మెరుగుపడుతుంది. ఈ ముక్కలు గా చేసిన పశు గ్రాసాన్ని చాలా సులభంగా బస్తాలలో, తక్కువ స్థలంలో నిల్వ చేసుకోవచ్చు. రవాణా కూడా సులభంగా వుంటుంది. ఇలా ముక్కలు చేసి ఇవ్వటం వలన పశువులు కొంచెం ఎక్కువ గా తిని మంచి నాణ్యత కలిగిన పాలను ఇస్తాయి. పాల దిగబడి కూడా పెరుగుతది.



# పుష్పగిరిపై వింత




జరిగిన కథ : మాళవరాజ్యం శత్రువుల వశమైంది. రాజైన ధర్మపాలుని ఇద్దరు కుమారుల్లో పెద్దవాడు అదృష్టదీపుడు. గొల్లవారి వద్ద పెరిగినా, తన తెలివితేటలతో భారతావనిలోనే గొప్ప చక్రవర్తిగా పేరు గడించాడు. తన సోదరుణ్ని, తల్లిదండ్రులను కలుసుకునే క్రమంలో.. విదర్భ యువరాణిని గాంధర్వ వివాహం చేసుకున్నాడు. ఆ తరువాత పుష్పగిరిలో ఒక బ్రాహ్మణుని కలిశాడు. "అయ్యా! మాది కౌశాంబి. నేను మాళవ ప్రభువైన ధర్మపాలుని పురోహితుణ్ని. నేటికి సరిగ్గా పద్దెనిమిదేళ్ల కింద మా రాజ్యం శత్రువుల పరమైంది. మా రాజుగారు అప్పటినుంచి బందీగానే ఉన్నారు. మేమంతా పరదేశీయుల పాలనలో నానా అగచాట్లూ పడుతున్నాం. మీరు అచ్చంగా మా రాజుగారి పోలికలోనే ఉన్నారు. మీరెవరో తెలుసుకోవచ్చా?" అని ప్రశ్నించాడు బ్రాహ్మణుడు. అదృష్టదీపుడికి తానెవరో చక్కగా బోధపడింది. కానీ, ఆ విషయాన్ని బ్రాహ్మణుడితో పంచుకోలేదు. మాళవదేశం గురించి, ధర్మపాలునికి జరిగిన అన్యాయం గురించి మరికొన్ని ప్రశ్నలడిగి తెలుసుకున్నాడు.

**ఆ తరువాత బలభద్రుణ్ని దూరంగా తీసుకుపోయి..**

"మిత్రమా! అంగడివీధిలో నావంటి వాణ్ని చూశానని చెప్పావు. ఆరోజు సన్యాసి చెప్పిన జోస్యం ప్రకారం నాకు తమ్ముడు, తల్లిదండ్రులు ఉన్నారట. ఇప్పుడీ బ్రాహ్మణుడేమో మాళవ రాజ్యాధిపతి నా తండ్రి కావచ్చని చెబుతున్నాడు. ఈ మూడూ కలిపి చూస్తే.. అవన్నీ నిజాలేనని అనిపిస్తున్నది. పద.. నువ్వు ఇందాక చూసిన కుర్రవాడెవరో కనుక్కుందాం" అంటూ ముందుకు నడిచాడు. అంతకుముందు బండిమీద బందీగా రాజభటులు తీసుకువెళ్లిన కుర్రవాని పేరు హరిదత్తుడని తెలిసింది. పుష్పగిరి ప్రభువైన రాజవాహనుడి కుమార్తె ప్రియంవద అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పలేక పోయినందువల్ల అతనికి ఉరిశిక్ష పడింది.

"ఎలాగైనా అతణ్ని రక్షించాలి. నేనిప్పుడే పోయి రాకుమారి ప్రశ్నలకు సమాధానం చెబుతానని మాటిచ్చి, అతణ్ని విడిపిస్తాను".. అన్నాడు అదృష్టదీపుడు.

"మిత్రమా! తొందరపడకు. ఆ రాకుమారి అడిగే ప్రశ్నలేమిటో తెలియకుండా ముందుగానే సవాలు స్వీకరించడం ప్రమాదం" చెప్పాడు బలభద్రుడు.

"నాకేమీ పరవాలేదు. ఎలాగైనా అతను బతికితే చాలు. మిత్రగుప్తుడనేవాడు రాకుమారి ప్రశ్నలకు సమాధానం చెబుతాడని, రాజుగారితో మాట్లాడేంత వరకూ ఉరిశిక్షను ఆపమని భటులతో చెప్పు. సమయం లేదు. పదపద" అంటూ.. మిత్రుణ్ని వధ్యశాలకు పంపాడు అదృష్టదీపుడు.

తాను నేరుగా రాజాస్థానానికి వెళ్లాడు. రాజవాహనునికి నమస్కరించి..

"అయ్యా! మాది కాశీపురం. నా పేరు మిత్రగుప్తుడు. నేను మీ కూతురు వేసిన ప్రశ్నలకు నెల రోజుల లోపుగా సమాధానాలు ఇస్తాను. కానీ, నాకోసం కాదు.. మీరు ఉరిశిక్ష వేసిన హరిదత్తుని కోసం ఆ సమాధానాలు చెప్పబోతున్నాను. దయచేసి శిక్ష రద్దు చేయండి. నేను జవాబులు ఇవ్వ లేకపోతే అతని బదులుగా నన్నే ఉరి తీయించవచ్చు" అన్నాడు అదృష్టదీపుడు.

అంతా విన్న రాజవాహనుడు విచారం వ్యక్తం చేశాడు. "ఇప్పటికే హరిదత్తుని విషయంలోనే ప్రజలు నన్ను నానారకాలుగా నిందిస్తున్నారు. అయినా మా అమ్మాయి చేపట్టిన వ్రతం ప్రకారం సమాధానం చెబుతానని ముందుకువచ్చి, చెప్పలేకపోతే ఉరి తీయకతప్పదు. ఏది ఏమైనా నీకోసం అతని శిక్షను ఆపగలను. కానీ, విడుదల చేయలేను. నువ్వు సమాధానం చెప్పలేకపోతే నిన్ను, అతణ్ని కూడా శిక్షించాల్సి వస్తుంది" అని హెచ్చరించాడు.

దానికి అదృష్టదీపుడు అంగీకరించాడు. హరిదత్తునికి శిక్ష నిలిపేయాల్సిందిగా మహారాజు ఆజ్ఞాపత్రిక రాసిచ్చాడు. ఆ తరువాత.. "మహారాజా! మీ కుమార్తె అడగాలనుకున్న ప్రశ్నలేంటో తెలుసుకోవచ్చా?" అని అడిగాడు అదృష్టదీపుడు. అప్పుడు రాజవాహనుడు ఆ ప్రశ్నల పత్రికను తెప్పించాడు. అందులో కొన్ని ప్రశ్నలు పద్యరూపంలో ఉన్నాయి. ఆ పద్యాల సారాంశమేమిటంటే.. 'భువనేశ్వరీ దేవికి ఎన్ని ముఖాలున్నాయి? ఆయా ముఖాలు ఏయే రంగుల్లో ఉంటాయి? ఆమె ఆలయం ఎక్కడుంది? ఆ ఆలయంలో కనిపించే లిపి ఏమిటి?.. ఈ ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చినవారిని రాకుమార్తె ప్రాణాధీశునిగా వరించాలి. చెప్పలేని వారికి మరణశిక్ష విధించాలి. ఇది భువనేశ్వరీ మాత ఆజ్ఞ'.. ఆ పత్రికను ఒకటికి రెండుసార్లు చదివి, తిరిగి మహారాజుకు ఇచ్చేశాడు అదృష్టదీపుడు. రాజాస్థానంనుంచి బయటపడి మిత్రుడు బలభద్రుణ్ని కలుసుకున్నాడు. అతనికి ఆ ప్రశ్నలు వివరించి చెప్పాడు.

"ఏమిటీ తలాతోకా లేని ప్రశ్నలు? ఆమె ఎక్కడో చూసిన భువనేశ్వరి ఆలయం మనకెలా తెలుస్తుంది? అందుకే తొందరవద్దని నేను ముందుగానే హెచ్చరించాను. నువ్వే వినలేదు. ఈ ప్రశ్నలకు ఎవడూ సమాధానం చెప్పలేడు. ఇప్పటికే ఎంతోమంది చెప్పలేక మరణించారని చెప్పుకొంటున్నారు. మిత్రమా! నువ్వు ఏమైపోతావోనని నాకు బెంగగా ఉంది" అన్నాడు బలభద్రుడు.

"మరేమీ పరవాలేదు. నాకింకా నెలరోజుల ఆయుర్దాయం ఉంది. అప్పటిలోగా మనం ఎలాగైనా ఆ ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవాలి. అందుకోసం ప్రియంవదను రహస్యంగా అనుసరించాలి. నువ్వొక పనిచెయ్యి. ప్రియంవద పరిచారికలలో ఎవరితోనైనా ఎలాగో ఒకలా స్నేహం చేసుకో. ఆమె ద్వారా ప్రియంవద తరచుగా ఎక్కడెక్కడికి వెళ్తుందో, ఆమె అభిరుచులు ఎలాంటివో తెలుసుకో. వాటిని బట్టి మనకేమైనా ఆధారాలు దొరకవచ్చు" అని చెప్పాడు అదృష్టదీపుడు. అతను చెప్పినట్లుగానే ప్రియంవద చెలికత్తె అయిన కలహంసికతో పరిచయం పెంచుకున్నాడు బలభద్రుడు. ఆమె ద్వారా.. ప్రియంవద ప్రతి శుక్రవారం కేళీశైలానికి వెళ్తుందని తెలుసుకున్నాడు. ఎవరి కంటా పడకుండా ఆమెను అనుసరించి, అదృష్టదీపుడు కూడా పుష్పగిరి పట్టణానికి ఉత్తరదిక్కున ఉన్న కేళీశైలానికి వెళ్లాడు. ప్రియంవదతోపాటు అక్కడ పదిమంది పరిచారికలు ఉన్నారు. వారందరూ ఆ కొండకింది వరకూ ఆమెతో కలిసే వచ్చారు. కానీ, ఆ శిఖరంపైకి మాత్రం ప్రియంవద ఒంటరిగా వెళ్లింది. ఆమె పైకి వెళ్లడం చూసి, అదృష్టదీపుడు వేరే దిక్కునుంచి కొండ కొమ్ముపైకి వెళ్లి చూశాడు. అక్కడ ప్రియంవద కనిపించలేదు. ఎలా మాయమైందో అర్థంకాక అదృష్టదీపుడు తబ్బిబ్బు పడ్డాడు. తిరిగి కొండపాదం వద్ద ఉన్న పరిచారికల దగ్గరికి వచ్చాడు. అప్పటికి ప్రియంవద కొండపైనుంచి దిగివచ్చింది. ఆమె చేతిలో దేవీపూజ చేసిన పళ్లెం ఉంది. పరిచారికలు ఆ పళ్లేన్ని అందుకున్నారు. ఆ తరువాత

**వాళ్లందరూ పల్లకి ఎక్కి అక్కడినుంచి వెళ్లిపోయారు.**

అదృష్టదీపుడు మాత్రం అక్కడే ఉండిపోయాడు.

'కొండపైనే భువనేశ్వరీదేవి ఆలయం ఉండి ఉండాలి. ఎక్కడుందో కనిపెట్టాలి!' అనుకుంటూ అదృష్టదీపుడు మళ్లీ కొండపైకి వెళ్లాడు. సుమారుగా 6 కిలోమీటర్ల చుట్టుకొలతతో, సమచతురస్రంగా, ఎక్కడానికి అనువుగా ఉన్నది ఆ కొండ. అక్కడంతా తుప్పలే కానీ, దట్టమైన అడవి లేదు. ఎంతగా వెతికినా ఏమీ కనిపించలేదు.

చివరికి విరక్తి కలిగి కొండదిగి పట్టణంలోకి వెళ్లిపోయాడు. బలభద్రునితో అనేకరకాల ప్రశ్నలు అడిగించి, కలహంసిక నుంచి సమాధానాలు రాబట్టాడు. ఆమె మాటల్ని బట్టి.. ఆ కొండపైనే కీలకమైంది ఉన్నదని అదృష్టదీపునికి అర్థమైంది. కానీ, ఎంత వెతికినా ప్రయోజనం లేకుండా ఉంది. పట్టుదలగా ప్రతిరోజూ వెళ్తూ.. అణువణువూ, ప్రతి పొదా గాలించసాగాడు. ఆ వెతుకులాటలోనే వారంరోజులు గడిచిపోయాయి. మళ్లీ శుక్రవారంనాడు ప్రియంవద కొండకు రానేవచ్చింది. అదృష్టదీపుడు ఆమెకు తెలియకుండా మరోసారి నీడలా అనుసరించాడు.

చేతిలో పూజాద్రవ్యాలున్న పళ్లెంతో కొండ ఎక్కుతున్న ప్రియంవద.. ఉన్నట్లుండి ఒకచోట గాలిలో గాలిలా కలిసిపోయింది. తాను చూస్తున్నది కలనో.. వైష్ణవమాయనో.. అదృష్టదీపునికి అర్థం కాలేదు. ప్రియంవద మాయమైనచోట గాలిలో చేతులతో కలయదిప్పి చూశాడు. అక్కడ మనుషుల తాలూకు స్పర్శ ఏమీ లేదు. కొండమీద అవే పాత తుప్పలు తప్ప, వెలుగునీడల్లో మార్పులు లేవు. జరిగిన దానికి విస్తుపోతూ చాలాసేపు ఒక పొదనీడలో కూర్చున్నాడు. చూస్తుండగానే ప్రియంవద ఎలా వెళ్లిందో.. అలాగే తిరిగి వచ్చింది. భూమ్యాకాశాల మధ్య ఏ ఆలంబన లేకుండా దేవతాస్త్రీ మాదిరిగా స్వేచ్ఛగా కొండ దిగివెళ్లడం ప్రారంభించింది. 'ఈ రహస్యం ఏమిటో ఛేదించిగానీ ఊళ్లోకి వెళ్లకూడదు' అని గట్టిగా తీర్మానించుకున్నాడు అదృష్టదీపుడు. చీకటిపడినా కొండ దిగకుండా గాలింపు కొనసాగించాడు. ఫలితం ఏమీ కనిపించలేదు. పొద్దుపోయిన తరువాత ఒకచోట ఉత్తరీయం పరుచుకుని, నిద్రకు ఉపక్రమించాడు. వెల్లకిలా పడుకుని, కండ్లు తెరిచి చూసేసరికి అల్లంత దూరాన జిగేల్మంటూ వెలుగులు విరజిమ్ముతున్న ఒక దివ్యదేవాలయం దర్శనమిచ్చింది. 'ఏమిటీ వింత?' అనుకుని, ఆశ్చర్యంతోలేచి కూర్చునేసరికి వెలుగులు లేవు.. ఆలయమూ లేదు.

'వట్టి భ్రాంతి కాబోలు!' అనుకుని మేను వాల్చేసరికి.. మళ్లీ ఆ దేవాలయం దర్శనమిచ్చింది. అలా మరో రెండుసార్లు అదేరకంగా పరీక్షించిన తరువాత.. కీలకం అంతా తన ఉత్తరీయం కిందనున్న గడ్డిమొక్కల్లో ఉన్నదని అర్థం చేసుకున్నాడు. ఉత్తరీయాన్ని జరుపుతూ దానికింద ఉన్న ఒక్కో మొక్కనూ తడిమి చూడటం మొదలుపెట్టాడు. కేవలం ఒక మొక్కను పట్టుకున్నప్పుడు మాత్రమే ఆ ఆలయం దర్శనమిస్తున్నదని గ్రహించాడు. తన మొలలో ఉన్న బాకును తీసి, ఆ మొక్కను మొదలంటా కోసి చేతిలో పట్టుకున్నాడు. ఆ సమయంలో అతని కుడికన్ను, కుడిభుజం, కుడితొడ అదరసాగాయి. ఆ శుభసూచకాలను కనిపెట్టి, సంతోషంతో తనముందు కనిపిస్తున్న ఆలయంలోకి ప్రవేశించాడు. రత్నకాంతులతో ధగధగలాడుతున్న ఆలయ ద్వారానికి రెండువైపులా ద్వారపాలకుల విగ్రహాలున్నాయి. అతను ఆ విగ్రహాలను చూసి, నిజమైన స్త్రీలేమోనని భ్రమపడ్డాడు. కాదని తెలుసుకుని, చుట్టూ పరికిస్తూ లోపల అడుగుపెట్టాడు. మణిస్తంభాలతో ప్రకాశిస్తున్న ఆ మందిరాన్ని చూడగానే దిగ్భ్రమ కలిగింది. అందులో అనేక గదులు ఉన్నాయి. అవన్నీ రత్నాలు పొదిగిన తలుపులతో మూసి ఉన్నాయి. వాటిలోని వింతలు కనిపెట్టాలని సాహసంతో ఒక తలుపు తెరిచి చూశాడు. ఒక్కసారిగా కండ్లు మిరుమిట్లు గొలిపాయి. పెద్ద ఉసిరికాయలంత వజ్రాలు గుట్టలు పోసి ఉన్నాయి. దోసెడు వజ్రాలు తీసి ఉత్తరీయంలో మూటగట్టుకున్నాడు. మరోగది తలుపు తీసేసరికి వైడూర్యాలు కనిపించాయి. ఇక వరుసగా ప్రతిగదిలో రత్నాలు, బంగారు నాణేలు.. ఇలా వరుసగా నవనిధులూ అతనికి దొరికాయి. ఆ విశేషాలన్నీ చూసుకుంటూ మందిరంలో తిరుగుతుండగా.. ఒక మూలన మెట్లు కనిపించాయి. వాటిని అనుసరించి పైకి వెళ్లాడు. మామూలు కండ్లు చూడలేనంత గొప్ప వెలుగు తప్ప అక్కడేమీ లేదు. కొంతసేపు కండ్లు మూసుకుని, నిదానంగా తెరిచేసరికి.. వెలుగంతా పోయి, తేటతెల్లంగా కనిపించసాగింది. అక్కడి గోడలలో రత్నాలు పొదిగి ఉన్నాయి. నేలపై రత్నకంబళి పరిచి ఉంది. దూరంగా ఒక బంగారు శక్తి విగ్రహం కనిపించింది. రెండుచేతులు, మూడుతలలు గల ఆ శక్తి విగ్రహం భయం గొలిపేలా ఉంది.

పెరుగుతున్న గుండెవేగాన్ని ఎలాగో అణుచుకుంటూ ఆ విగ్రహాన్ని పరీక్షించి చూడగా, దాని వెనుక మళ్లీ మెట్ల మార్గం కనిపించింది. ఆ మెట్లెక్కి పైకి వెళ్లగా దేవీ సన్నిధానం గోచరించింది. ఐదు వర్ణాలు కలిగిన ఐదు ముఖాలతోనూ, పది చేతులతోనూ.. అఖిల భువనాలనూ కాచి రక్షించగల తేజస్సుతోనూ ఒప్పుతున్న ఆ మహాదేవీ పీఠంపైన.. 'భువనేశ్వరీ మాత' అని రాసి ఉంది. ఆమె వెనుకగోడ మీద.. 'ఎవరికీ చేజిక్కని ఔషధ తీగను చేతపట్టుకుని ఎవడు ఈ ఆలయ ప్రవేశం చేస్తాడో.. అతనే ఇక్కడున్న నిధులన్నిటికీ అధికారి అవుతాడు. నా ప్రియభక్తురాలైన ప్రియంవదకు భర్త అవుతాడు' అని అర్థం వచ్చే పద్యం రాసి ఉంది.


**దానిని చూసి..**

'అయ్యయ్యో! నేను ఈ కష్టాలన్నీ పడింది హరిదత్తుని కోసమే కానీ, నాకోసం కాదు కదా! అతను వలచిన ప్రియంవదను నేనెలా చేపట్టగలను?! సరే! ముందు అతని ప్రాణాలు రక్షించగలిగితే.. ఆ పై సంగతి తరువాత ఆలోచించుకోవచ్చు' అనుకున్నాడు అదృష్టదీపుడు.

ముందుగా భువనేశ్వరీదేవిని అర్చించాలనే సంకల్పంతో తాను తెచ్చిన ఔషధ తీగను పరాకుగా కిందపెట్టి, ఆమె ఎదుట సాష్టాంగ నమస్కారం చేశాడు. కొంతసేపు భక్తిపూర్వకంగా ధ్యానం చేసి, కండ్లు తెరిచి చూసేసరికి అక్కడ దేవీ ఆలయం లేదు. పచ్చికలు, తుప్పలు, శిలలు తప్ప.. మరేమీ లేవు.

# విక్రమార్కుని మనుమడు

**మణిసిద్ధుడు అనే యతి కాశీయాత్ర చేయాలనుకున్నాడు. యాత్రలకు ఒంటరిగా వెళ్లకూడదనే నియమాన్ని అనుసరించి, తోడుగా రమ్మని గోపాలుణ్ని కోరాడు. అయితే తనకు కథలంటే ఇష్టమని, దారిమధ్యలో కనిపించిన విశేషాలన్నీ చెబితే తప్ప.. తాను రానని మెలిక పెట్టాడు గోపాలుడు. మణిసిద్ధుని వద్ద ఒక మణి ఉంది. ఆ మణిసాయంతో వాళ్లిద్దరూ చెప్పుకొన్న కథలే కాశీమజిలీలు. వీటిని 1930వ దశకంలో మధిర సుబ్బన్నదీక్షిత కవి రచించారు.ఉజ్జయినీ నగరం వెలాతెలా పోతున్నది. విక్రమార్క చక్రవర్తి రెండువేల సంవత్సరాలు ప్రజారంజకంగా పాలించి, ఇంద్రుని అర్ధ సింహాసనాన్ని అధిష్ఠించడానికి వెళ్లిపోయాడు. అతని కొడుకైన కీర్తికేతునికి పట్టాభిషేకం జరిగింది. కీర్తికేతుడు రాజ్యానికి వస్తూనే మంత్రులను పిలిచి..**



"కోశాగారంలో నిల్వలెంత ఉన్నాయి?" అని ఆరాతీశాడు.

"మహా అయితే ఓ పదిరోజుల ఖర్చులకు సరిపోతాయి మహారాజా!" అన్నారు వారు.

"ఇంత విశాలమైన రాజ్యంలో ఓ ఏడాదికి కూడా ఆదాయ నిల్వలు లేవా!? ఇదెక్కడి విడ్డూరం?!" అని విస్తుపోయాడు కీర్తికేతుడు.

"మహారాజా! తమ తండ్రిగారు జగద్విఖ్యాతులైన చక్రవర్తి అనే మాట నిజమే. రాజ్యం మాత్రం చాలా చిన్నదే! ఇదిగో ఈ పటం చూడండి. మనదేశం ఇంత మాత్రమే! విక్రమార్కుల వారెప్పుడూ దండయాత్రలు చేసి, ఇతర రాజ్యాలను ఆక్రమించలేదు. ఒకవేళ యుద్ధాలు సంభవించినా.. గెలిచిన రాజ్యాలను ఆయా రాజ్యాల వారసులకే తిరిగి ఇచ్చేసేవారు" అని వివరించారు మంత్రులు.

"పోనీలెండి ఈ కాస్తయినా మిగిల్చారు. ఇందులో వ్యవసాయ భూములపై పన్ను రాబడి ఉండాలి కదా!. ఇతర పన్నులు కూడా వేస్తారు కదా! అవన్నీ ఏమైపోయినట్లు?!" అడిగాడు కీర్తికేతుడు దేశపటాన్ని చూపిస్తూ.

**అందుకు మంత్రులు..**

"మహారాజా! దేవబ్రాహ్మణ మాన్యాలపై పన్నులు లేవు. అవి రెండూ తీసేయగా పన్నులు వసూలయ్యే భూమి అతి స్వల్పం. ఆ ఆదాయం కూడా దానధర్మాలకు, సత్రాల నిర్వహణకు బొటాబొటిగా సరిపోతుంది. ఇక పై ఖర్చులన్నీ మన దివాణం నుంచి వెళ్లాల్సినవే కదా!" అని వివరించారు.

"ఇలా అయితే ఈ రాజ్యాన్ని పాలించడానికి కావాల్సిన సంపదంతా ఎక్కడినుంచి వస్తుంది?".

"విక్రమార్కుల వారు ఎప్పుడు కోరుకుంటే అప్పుడు ఆకాశం నుంచి ధనం కురిసేది. ఆ ధనాన్ని నిల్వపెట్టుకోవడం వారికెప్పుడూ అలవాటు లేదు మహారాజా!".

**కీర్తికేతుడు ఆ మాటలకు చిరాకు పడ్డాడు.**

"ఆహా! చాలు చాలు. ఈ భరతఖండాన్ని ఏలిన చక్రవర్తులలో తనంతటివాడు తానని పేరుపడిన విక్రమార్కులవారు ఆఖరికి.. కొడుక్కు మిగిల్చింది ఇదన్నమాట. ఆయనకేమో కీర్తికావాలి.. మిగిలినవాళ్లు మట్టి తిని బతకాలి కాబోలు. ఆయనగారు ఏడాపెడా దానధర్మాలు చేసి యాచకులను పెంచాడు కానీ, యాచకులే లేకుండా చేయగలిగాడా?! సరిసరి.. ఇకనుంచి రాజ్యంలో కొత్త శాసనాలు అమలులోకి వస్తాయి" అని ప్రకటించాడు. ఆనాటినుంచి రాజ్యంలో దేవమాన్యాలు రద్దయ్యాయి. దీపారాధనలకు చమురు కొనడానికి కూడా ఆదాయాలు సరిపోక చాలా గుళ్లలో గబ్బిలాలు ఎగరసాగాయి. అగ్రహారాలపై కవిపండితుల హక్కుభుక్తాలు వెనక్కి వెళ్లిపోయాయి. సత్రాలు మూతపడ్డాయి. దానమిచ్చేవాడు, పుచ్చుకునేవాడు ఇద్దరూ పన్ను చెల్లింపుదారులే అయ్యారు. రాజ్యంలో జరుగుతున్న ఈ అవకతవకలన్నీ పట్టపురాణి చారుమతి చెవిన పడ్డాయి. ఒకనాడామె రాజును చేరవచ్చి..

"ప్రభూ! సిరులు పాదరసం లాంటివి. పట్టబోతే చెల్లాచెదురుగా ఎటుపోతాయో చెప్పలేం. యౌవనం ప్రవాహవేగం కలది. జీవితం క్షణభంగురం అని తెలుసుకుని, దానధర్మాలు చేయనివాడు స్వర్గద్వారాలను చేరుకోలేడు. పైగా ముదిమి వయసులో అనేక రోగాలపాలై నరకాన్ని అనుభవించి, మరణిస్తాడని పురాణాలు చెబుతున్నాయి. అందులోనూ విక్రమార్కుని వంటి ధర్మాత్ముని కడుపున పుట్టి మీరింత పిసినిగొట్టుగా మారడం ఎందుకు?" అని హితబోధ చేసింది. కీర్తికేతుడు ఆమెవంక చిరాకుగా చూశాడు.

"ఆదాయం లేని రాజ్యాన్ని పాలించడం ఎంత కష్టమో నీకు తెలుసా?!" అని తీవ్రంగా ప్రశ్నించాడు.

"ధనానికి మీకు లోటేముంది ప్రభూ! మీ తండ్రిగారు మీతో చెప్పని రహస్యం ఒకటి ఉంది. మన పెరటిలో కల్పవృక్షం ఉంది. మీ కుమారుని తరం వరకు ఆ కల్పవృక్షం మనకు కావాల్సినవన్నీ సమకూరుస్తుందని దేవేంద్రుడు వరమిచ్చాడట" అని చెప్పిందామె. ఆమె మాటలతో కీర్తికేతుని కన్నులు విప్పారాయి.

"ఇకనైనా మీ తండ్రితాతలు ఆచరించిన సంప్రదాయాలను మీరూ కొనసాగించండి ప్రభూ!" అన్నది రాణి వేడుకోలుగా. కానీ, కీర్తికేతుడు ఆమె మాటలు తోసిపుచ్చాడు.

"కల్పవృక్షం ఉన్నది.. దేశంలో ముష్టివాళ్లను పెంచి పోషించడానికా?! దానితో చాలా పనులున్నాయి. సైన్యాన్ని అభివృద్ధి పరచాలి. దండయాత్రలు నిర్వహించి, దేశాన్ని పెంచుకోవాలి. ఇవన్నీ నీకు చెప్పినా అర్థం కావు. మాట్లాడకుండా ఊరుకో" అన్నాడు. చారుమతి చేసేదేమీ లేక కన్నీరు నింపుకొన్నది.

కీర్తికేతునికి పదహారేళ్ల వయసున్న ఓ కుమారుడున్నాడు.. అతని పేరు విజయభాస్కరుడు. వయసులో చిన్నవాడైనా తాతకంటే దయామయుడు. అడిగినవారికి లేదనకుండా దానమివ్వడంలో ఆయనను కూడా మించిపోయాడు. తండ్రికి తెలియకుండా రోజూ ఖజానా నుంచి కొంత ధనం తీసుకుపోయి, దారిలో కనిపించే పేదసాదలకు పంచిపెడుతుండే వాడు. మొదట్లో ఆటగా మొదలైన ఆ అలవాటు ఆ కుర్రవాడికి క్రమంగా వ్యసనంగా మారిపోయింది. కోశాగారంలో పెద్దయెత్తున ధనం మాయమవ్వడం కీర్తికేతుని దృష్టికి వచ్చింది. అధికారులను పిలిచి విచారించగా.. దానికి కారణం తన కుమారుడే అని తెలిసింది.

"యువరాజు నుంచి ఎవరెవరు దానాలు తీసుకున్నారో వాళ్లందరినీ ఖైదు చేయండి" అని ఆజ్ఞాపించాడు. 'చిత్తం ప్రభూ!' అంటూ ఆ భటులు వెళ్లిన కొద్దిసేపటికే మరికొందరు వచ్చి.. అతనికో దుర్వార్త చెవిన వేశారు. "యువరాజుల వారు ఇందాకా కల్పవృక్షం వద్దకు వెళ్లారు మహారాజా! తాను బతికి ఉన్నంతకాలం ధర్మపరులైన వారిని సేవించి, స్వర్గానికి తిరిగివెళ్లమని వృక్షదేవతను ప్రార్థించారు. చూస్తుండగానే కల్పవృక్షం ఆకాశానికి ఎగిరిపోయింది. చిన్నవేరు ముక్కకూడా మిగలకుండా పెద్ద గొయ్యి మాత్రమే మిగిలింది" అని చెప్పారు.ఆ వార్త వింటూనే కీర్తికేతుడు కుప్పకూలిపోయాడు. తన ఆశలన్నీ ఆవిరి చేసిన కొడుకుపైన, అతణ్ని అలా తయారుచేసిన భార్యపైనా విపరీతమైన క్రోధం కలిగింది. ఆ ఆవేశంలో..

"తల్లీ కొడుకులిద్దరినీ దూరంగా అడవిలోకి తీసుకుపోయి వధించండి. వాళ్లిద్దరి నెత్తురంటిన కత్తి చూసేవరకూ నాకు శాంతిలేదు" అని భటులను ఆజ్ఞాపించాడు.రాజాజ్ఞను అతిక్రమించే అవకాశం లేదు కనుక, భటులు వాళ్లిద్దరినీ బంధించారు. దూరాన ఉన్న అడవిలోకి తీసుకువెళ్లి, వధ్యశిలపైకి చేర్చారు. "మహారాణీ! మా ఉద్యోగధర్మం నిర్వర్తిస్తున్నాం. మమ్మల్ని మన్నించడమ్మా!" అని వేడుకున్నారు.

"నాయనా! దయచేసి నా కొడుకుకంటే ముందుగా నన్ను వధించండి" అని కోరుకుంది మహారాణి.. తల్లిమనసు కావడం మూలాన."ఎందుకమ్మా! నేను మాత్రం నీ మరణాన్ని తట్టుకోగలనా? మనకు ఆయువుంటే ఈ కత్తి మనల్నేమీ చేయలేదు" అని ఊరడించబోయాడు విజయభాస్కరుడు. అతడి మాటలు నిజం చేస్తూ సరిగ్గా ఆ సమయంలోనే అక్కడికో సింహం వచ్చింది. సైనికులపై పడి బీభత్సం సృష్టించసాగింది. విజయభాస్కరుడు కట్టుతాళ్లు తెంచుకునే లోపల సైనికులందరినీ చంపి ఎటో వెళ్లిపోయింది సింహం. ఇటువంటి సన్నివేశాలు చూసినప్పుడే 'దైవఘటన' అంటుంటారు పెద్దవాళ్లు. చంపడానికి వచ్చినవాళ్లంతా చంపబడ్డారు. చనిపోవాల్సిన వాళ్లిద్దరూ బతికారు. విజయభాస్కరుడు తన తల్లిని తీసుకుని, తమను నరకడానికి సైనికులు తెచ్చిన కత్తిని ధరించి.. ఆ అడవినుంచి బయలుదేరాడు. ఉజ్జయినికి పెడగా తల్లీకొడుకులిద్దరూ చాలాదూరం నడిచారు. ఎండ కన్నెరుగని సుకుమారి కావడంతో మహారాణికి ఎక్కువదూరం నడిచేసరికి కాళ్లు బొబ్బలెక్కాయి.

"నాయనా! ఇక నాకు నడిచే ఓపిక లేదు. నన్నిక్కడే వదిలేసి, చీకటి పడేలోపుగా నువ్వు ఏదైనా సురక్షితమైన ప్రాంతానికి చేరుకో" అని ఎంతగానో చెప్పి చూసింది.

విజయభాస్కరుడు ససేమిరా అంగీకరించలేదు.

"ఆయువున్నంత వరకు అడవిలో ఉన్నా, నగరంలో ఉన్నా ఒకటే. ప్రాణభయంతో తల్లిని నట్టడవిలో విడిచిపెట్టి చరిత్రహీనుణ్ని కాలేను" అన్నాడు. తల్లికోసం కొన్ని పళ్లు, దుంపలు, మంచినీళ్లు తెచ్చి ఇచ్చాడు. ఒక పొదరింటికి సమీపంలో కొంతచోటు శుభ్రంచేసి, తల్లిని నిద్రించమని తాను కాపలా కూర్చున్నాడు. చీకటి దట్టమైంది. సుమారుగా అర్ధరాత్రి కావస్తుండగా అక్కడ మనుషుల అలికిడి వినిపించింది. వాళ్లిద్దరూ ఉన్న పొదరింటికి అవతలి వైపున నలుగురు దొంగల గుంపు ఒకటి వచ్చింది. వాళ్లో పన్నెండేళ్ల బాలికను ఒక బుట్టలో పెట్టుకుని తీసుకువచ్చారు. కాగడాల వెలుతురులో ఆ పొదరింటి మాటున ఉన్న ఒక తలుపు తెరుచుకుని, వాళ్లంతా లోనికి వెళ్లడం విజయభాస్కరుడు గమనిస్తూనే ఉన్నాడు. దాదాపు ఒక ఘడియ తరువాత ఆ దొంగలు బయటికి వచ్చారు.

"ఒరేయ్! రేపు పౌర్ణమి. ఆ చిన్నదాన్ని రేపే అమ్మవారికి బలివ్వాలి. రేపు చీకటిపడే సమయానికి తిరిగి వద్దాం" అన్నాడు దొంగల నాయకుడు. "సరే దొరా!" అంటూ దొంగలందరూ ఎక్కడి వాళ్లక్కడికి వెళ్లిపోయారు. అంతా సద్దుమణిగిందని అనుకున్న తరువాత విజయభాస్కరుడు మెల్లిగా ఆ పొదరింటి తలుపు తెరిచాడు. అదో భూగృహం. లోపలికి మెట్లున్నాయి. చీకటిలో తడుముకుంటూ లోపలికి వెళ్లిన తరువాత అనేక గదులున్నాయి. మణులు వెలుగుతున్నాయి. ఆ వెలుగులో అపార ధనరాశులు కనిపించాయి. ఓ పక్కగా ఇందాక తెచ్చిన అమ్మాయి కట్టిపడవేసి ఉంది. ఆ గదులకు మధ్యలో ఒక ఎత్తయిన వేదికమీద కాళికాదేవి దర్శనమిచ్చింది. రక్తం కారుతున్న నాలుక బయటికి చాపి, ఎర్రటి కన్నులు విప్పార్చి చూస్తూ భయం గొలిపేలా ఉన్నది దేవత. విజయభాస్కరుడు అమ్మవారి ముందుకు వెళ్లాడు.

"నువ్వు బిడ్డల్ని కన్న తల్లివా? ఎందుకు వేశావమ్మా ఈ వేషం?! నీ బిడ్డలు తప్పు చేస్తుంటే వద్దని వారించాల్సింది పోయి, మరింత ప్రోత్సహిస్తున్నావా? నీకింత రక్తదాహమేంటి?!" అని దేవతను ప్రశ్నించాడు. అంతలోనే ఒక నిర్ణయానికి వచ్చి.."నువ్వంటూ లేకపోతే తప్ప.. ఈ బలులు ఆగవు" అంటూ సర్రున కత్తి దూశాడు. అప్పుడు విగ్రహం నుంచి మాటలు వినిపించాయి.

"ఆగు కుమారా! దేవతాద్రోహానికి ఒడిగట్టకు. నువ్వు చెప్పినట్లే ఇకనుంచి నేను బలులు అంగీకరించను. కేవలం కందమూలాలు మాత్రమే ఆరగిస్తాను. నన్ను రక్షించు" అన్నది కాళికాదేవి.

ఆ మాటలతో విజయభాస్కరుడు కరవాలాన్ని పక్కన పెట్టాడు.